



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 95 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 15 | డిసెంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-



## బీజేపీని ద్రోణుడితో పోల్చిన రాహుల్

**రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిపై ఫైర్..!**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
పార్లమెంట్ లో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో భాగంగ ఇవాళ లోక్ సభలో విపక్ష రాహుల్ గాంధీ మాట్లాడారు. గతంలో తన రెండు ప్రసంగాల్లో అభయ ముద్ర గురంచి మాట్లాడినట్లు రాహుల్ గాంధీ గుర్తుచేశారు. అంతా మన రాజ్యాంగాన్ని సుదీర్ఘంగా ఉందని మెచ్చుకుంటుంటన్నారు. ఒకే సిద్ధాంతంపై ఆధారపడి దీన్ని రూపొందించారు. రాజ్యాంగం తెరిస్తే అంబేద్కర్, నెహ్రూ, గాంధీ ఆలోచనలు కనిపిస్తాయన్నారు. ఇవన్నీ శివుడు, గురునానక్, కబీర్, మహావీరుడి నుంచే వచ్చాయన్నారు. ఇది ఆధునిక భారత రాజ్యాంగ పత్రం అన్నారు. ఆరెస్సెస్ అధినేత రాజ్యాంగం గురించి చెప్పిన మాటలతోనే తాను ప్రసంగం ప్రారంభిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. భారతీయుల గురించి రాజ్యాంగంలో లేదని, కానీ మనుస్మృతి బారతీయ ఆలోచనలతో ఉందని అన్నారన్నారు. శతాబ్దాలుగా మనుస్మృతి దేశం ఎలా నడవాలో తెలిపిందన్నారు. కాబట్టి మనుస్మృతే చట్టం అన్నారు. ఈ మాటలన్నీ సావర్కర్ వే అన్నారు. భారత రాజ్యాంగాన్ని పక్కకుబెట్టేలా ఆయన పుస్తకం రాశారన్నారు. ఈ మాటలకు మీరు కట్టుబడి ఉంటారా అని బీజేపీని ఆయన ప్రశ్నించారు. పెరియార్, బసవన్న

మిగతా 2



## సభ్యత్వ నమోదులో టీడీపీ కొత్త రికార్డు


- 73 లక్షలకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు
- క్యాడర్, నాయకులకు సీఎం చంద్రబాబు అభినందనలు
- టాప్-5లో రాజంపేట, నెల్లూరు సిటీ, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు
- నూతన సభ్యత్వాలకు తోడు పెద్ద సంఖ్యలో యువత, మహిళల మెంబర్ షిప్
- టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు

**అమరావతి, సిటీజన్ టైమ్స్ న్యూస్ :**
సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా.... నేటికి 73 లక్షలకు చేరింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది. సభ్యత్వ నమోదు అంశాలను ఆ విభాగ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. నేటికి దాదాపు

మిగతా 2

## ఎమర్జెన్సీతో దేశాన్ని జైలుగా మార్చిన కాంగ్రెస్

**రాజ్యాంగ చర్చకు జవాబు..! మోడీ ఫైర్**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
లోక్‌సభలో రాజ్యాంగంపై జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ చివర్లో సమాధానం ఇచ్చారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇది భారతదేశానికి గర్వకారణమని ప్రధాని మోదీ తెలిపారు. రాజ్యాంగ వారసత్వంపై చర్చకు సహకరించిన ఎంపీలు, స్పీకర్లకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రగతికి భారత రాజ్యాంగం కారణమన్నారు. ఇంతకాలం ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టినందుకు కోట్లాది మంది భారతీయులకు మోడీ ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగ నిర్మాతలు ప్రజాస్వామ్యాన్ని 1950లో పుట్టిన భావనగా చూడలేదని మోడీ తెలిపారు. వేల సంవత్సరాల పాటు భారత దేశ గొప్ప వారసత్వం నుండి వారు ప్రేరణ పొందారని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి ప్రజాస్వామ్యం అప్పటివరకూ తెలియదన్నారని, కానీ భారతదేశానికి ప్రజాస్వామ్య సంప్రదాయాలు చాలా కాలంగా తెలుసని మోదీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ చట్రం భారతదేశానికి పరాయిది కాదన్న తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యల్ని గుర్తుచేశారు. రాజ్యాంగ అసెంబ్లీలో

మిగతా 2

## మహిళలు ఉండగానే ఇళ్ల కూల్చివేతలా?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్ ప్రభుత్వం చేపట్టిన కూల్చివేతలపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. మనుషులు ఉండగానే ఇళ్లు కూల్చివేస్తారా? అని మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు మీ

మిగతా 2

## జగన్ కేసులకు అడ్డుగా 125 పిటిషన్లు


**సీబీఐ సంచలన రిపోర్ట్..!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో పాటు పలువురు రాజకీయ నేతలు, అధికారులపై దశాబ్దం క్రితం దాఖలైన ఆస్తుల కేసుల్లో విచారణను వేగవంతం చేయాలని, అలాగే ఈ కేసుల విచారణ వేరే రాష్ట్రానికి

## శబరిమలలో భారీ వర్షాలు !

**అయ్యప్ప స్వామి భక్తులకు బిగ్ అలర్ట్**



**శబరిమల :** వరుస అల్పపీడనాలు, తుఫాన్లు తాకిడి కొనసాగుతూ వస్తోంది. ఒకదాని వెంట ఒకటిగా అల్పపీడనాలు ఏర్పడుతూనే ఉన్నాయి దాదాపు రెండు నెలల నుంచి. ప్రతి సంవత్సరం నవంబర్/డిసెంబర్ నెలల్లో బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడటం సహజమే అయినప్పటికీ- ఇప్పుడు దీని తీవ్రత మరింత పెరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బంగాళాఖాతం ఆగ్నేయ దిశగా ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తమిళనాడు వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. చెన్నై సహా కడలూరు, మైలాడుథురై, నాగపట్నం, కరైకల్, చెంగల్పట్టు, విల్లుపురంలల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. తిరువా రూరు, తంజావూరు

మిగతా 2

## రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని రాజధానిలో రోడ్ల నిర్మాణాలు

**సీడ్ కేపిటల్ నుంచి నేరుగా హైవేలకు అనుసంధానం చేసేలా రోడ్ల డిజైన్లు**


**ప్రయివేట్ ఆస్తులకు ఎక్కువగా నష్టం జరగకుండా జాగ్రత్తలు**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
రాజధాని అమరావతిని జాతీయ రహదారులతో అనుసంధానం చేసేలా రోడ్లను రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు..రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని సీడ్ కేపిటల్ నుంచి నేరుగా హైవేలకు వచ్చేలా రోడ్లను డిజైన్ చేస్తున్నామన్నారు. ప్రజలెవరికీ ఇబ్బంది కలగకుండా రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. అయితే రోడ్ల డిజైన్ లో భాగంగా ఇళ్లు నష్టపోతున్న వారు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.రాజధానిలోని పలు రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన మార్గాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారాయన.సుమారు 4 గంటల పాటు పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసారు..సీడ్ కేపిటల్ లో ఇప్పటికే డిజైన్లు రూపొందించిన E 11, E13 రోడ్లను పొడిగించి 16వ నెంబర్ జాతీయ రహదారికి అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది...దీనికి సంబంధించిన డిజైన్ల రూపకల్పన ను అసోసియేట్స్ సంస్థకు అప్పగించారు..ఈ సంస్థ ఇచ్చిన డిజైన్లతో క్షేత్ర స్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు మంగళగిరి,నవులూరు,ఎర్రబాలెం గ్రామాల్లో పర్యటించి రోడ్లు వెళ్లే మార్గాలను పరిశీలించారు. వీటితో పాటు రాజధాని మీదుగా వెళ్తున్న

మిగతా 2

## ఐసీయూలోనే అద్వానీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబసభ్యులు వెంటనే ఆయనను ఢిల్లీలోని అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లారు. 97 ఏళ్ల వయసున్న అద్వానీ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కాగా.. తాజాగా ఆరోగ్యంపై అపోలో ఆసుపత్రి సిబ్బంది లేటెస్ట్ అప్డేట్ రిలీజ్ చేశారు. ఎల్‌కే అద్వానీ 1927లో నవంబర్ 8న ప్రస్తుతం పాకిస్థాన్‌లోని కరాచీలో జన్మించారు. సంపన్న వ్యాపారవేత్త కిషన్ చంద్ అద్వానీ, జియాని దేవి దంపతులకు ఆయన జన్మించారు. హైదరాబాద్‌లో డీజీ నేషనల్ కాలేజీలో చదివిన తర్వాత ముంబయి న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రంలో విద్యనభ్యసించారు. అనంతరం మిలిటెంట్ హిందూ గ్రూప్ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో చేరిపోయారు. అనంతరం దేశ విభజన జరిగింది. ఆ తరువాత భారతదేశం వచ్చిన తర్వాత శ్యాంప్రసాద్ ముఖర్జీ స్థాపించిన భారతీయ జనసంఘ్ పార్టీలో చేరారు. ఆ వెంటనే రాజస్థాన్ జనసంఘ్ పార్టీ

మిగతా 2

## ఏపీకి కావాల్సింది.. విజన్ కాదు విభజన హామీలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలోని కూటమి సర్కారుపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నేరుగా ఎటాక్ చేశారు. నిన్న మొన్నటి వరకు అన్న జగన్‌పై నిప్పులు కురిపించిన షర్మిల.. అనూహ్యంగా ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. ఏపీకి సంబంధించిన సమస్యలపై ఆమె గళం వినిపించారు. తాజాగా ఎక్స్‌లో ఆమె కూటమి సర్కారుపై నిప్పులు చెరిగారు. ఏపీకి కావాల్సింది విజన్ కాదని, విభజన హామీలు సాధించే ప్రభుత్వమని తేల్చి చెప్పారు. శుక్రవారం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం విజన్-2047ను విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిని తప్పుబడుతూ.. చంద్రబాబు మరోసారి అరచేతిలో వైకుంఠం చూపించారని ఆమె మండి పడ్డారు. ఏపీ అభివృద్ధి చెందాలన్నా.. ఉద్యోగాలు రావాలన్నా.. పరిశ్రమలు రావాలన్నా.. కావాల్సింది.. విభజన హామీలేనని నొక్కి చెప్పారు. బంగారు బాతు లాంటి విభజన హామీలను వదిలేసి.. విజన్ ను

# ఎడిటర్ వాయిస్

## అసద్ పతనం, సిరియా కల్లోలం

సిరియాలోకి తహ్రీర్ అల్ షామ్, ఇంకా ఇతర సాయుధ వర్గాలు వేగంగా చొచ్చుకు పోవడంతో బషర్ అల్ అసద్ ప్రభుత్వం కూలిపోవడానికి దారితీసింది. ఆ విధంగా పశ్చిమాసియా లోని ఆఖరి లౌకిక ప్రభుత్వాన్ని కూలగొట్టడంలో అమెరికా కృతకృత్యమైంది. ఆఫ్ఘనిస్థాన్‌లోనూ పశ్చిమాసియా ఉత్తర ఆఫ్రికా ప్రాంతంలోని ఇరాక్, లిబియాలలో ఇక ఇప్పుడు సిరియాలోనూ లౌకిక ప్రభుత్వాలను కూల్చడంలోనే గాక తీవ్ర మతశాఖా యుద్ధాలను రాజేయడానికి కూడా అమెరికా సైనిక జోక్యం కారణమైంది. అమెరికా, అలాగే దాని సహాయంతో చెలరేగిన భస్మాసుర తీవ్రవాద బృందాలు సృష్టించిన విధ్వంసకాండ ప్రతి చోటా శాంతి, సుస్థిరతలకు ముప్పుగా పరిణమిస్తున్నది.

2011లో మొదలైన అంతర్యుద్ధం తర్వాత సిరియా మూడు ప్రాంతాలుగా విభజితమైంది. ఆ భూభాగంలో 65 శాతం మాత్రమే అసద్ ప్రభుత్వ అదుపులో వుండింది. రష్యా ఇరాన్ దానికి సహాయం అందించాయి. ఆ విధంగానే ఆ ప్రభుత్వం భూభాగాన్ని అదుపులో వుంచుకుంటూ తీవ్రవాద బృందాల దాడులను తిప్పికొట్టగలిగింది.

అంతర్గత పరిస్థితులు : 25 శాతం భూభాగంతో కూడిన రెండవ ప్రాంతం అమెరికా మద్దతుగల సిరియన్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఎస్.డి.ఎఫ్) అదుపులో సాగింది. తక్కిన ప్రాంతం ప్రత్యేకించి వాయువ్య భాగాలు హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్.టి.ఎస్) అధీనంలో వుంటూ వచ్చింది. అల్ ఖైదా, అల్ నుస్రా ఫ్రంట్‌ల నుంచి పుట్టిందే ఈ సంస్థ. 2016లో ప్రత్యేక సంస్థగా ప్రకటించుకున్న హెచ్.టి.ఎస్ ప్రబలమైన మిలిటెంట్ గ్రూపుగా రూపుదాల్చింది. అమెరికా, రష్యా, టర్కీలు దాన్ని తీవ్రవాద సంస్థగా ప్రకటించినా అసద్‌ను వ్యతిరేకించే దేశాలు దానికి లోపాయికారిగా అండనిస్తూ వచ్చాయి. ఇడ్లిబ్ స్థావరంగా చేసుకున్న హెచ్.టి.ఎస్ గత ఏడాది కాలంగా ఆయా శక్తులను సమీకృతం చేసేందుకు చురుగ్గా పని చేస్తూ దాడికి దిగింది. టర్కీ మద్దతుగల సిరియన్ నేషనల్ ఆర్మీ (ఎస్.ఎన్.ఎ) అనే మరో తీవ్రవాద వర్గం కూడా అదే సమయంలో మరో వైపు నుంచి దాడి చేయడం ఈ దాడికి ఊపునిచ్చింది. సిరియా ప్రభుత్వానికి ప్రధాన మద్దతుదారులైన రష్యా, ఇరాన్‌లు తమ తమ సరిహద్దు దేశాలలో సాగుతున్న సంఘర్షణలలో తలమునకలవుతున్నాయి. సిరియా ప్రభుత్వ రక్షణలో కీలక పాత్ర వహించే హిజ్బుల్లా ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాటంలో నిమగమైంది. ఈ కారణాలన్నీ కూడా అప్పటికే సంక్షోభంలో వున్న సిరియా ప్రభుత్వ మద్దతు మరింత బలహీనపడటానికి దారితీశాయి.

అసద్ నిరంకుశ పాలన : అసద్ కూడా జనరంజకమైన అధ్యక్షుడేమీ కాదు. ఆయన ప్రారంభించిన నయా ఉదారవాద విధానాలు ప్రజలలో అసంతృప్తికి కారణమైనాయి. బల ప్రయోగంతో ఆ నిరసనలను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజాస్వామిక హక్కులన్నీ కోత కోస్తూ నిరంకుశ పాలనను రుద్దింది. అమెరికా మద్దతుగల సామ్రాజ్యవాద శక్తులు ఈ అసంతృప్తిని ఉపయోగించుకుని ప్రభుత్వాన్ని అస్థిరపరచేందుకు పూను కున్నాయి. అల్ ఖైదా, దాని స్థానిక సహచర సంస్థగా వున్న అల్ నస్రా వంటి తీవ్రవాద సంస్థలను ప్రయోగించి అంతర్యుద్ధాన్ని రగిలించాయి. ఈ ప్రాంతంలో సామ్రాజ్య వాదానికి ప్రధాన దోస్తుగా వున్న ఇజ్రాయిల్ కూడా ఈ కల్లోల సృష్టిలో పాత్ర పోషించింది. ఈ అంతర్యుద్ధంలో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది గాయపడ్డారు. అరవై లక్షల మందికి పైగా సిరియన్లు శరణార్థులై దేశం వదలి పారిపోవలసిన పరిస్థితి ఏర్పడింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## పోల్చిన రాహుల్

ఖపూలే, అంబేద్కర్, గాంధీ గురించి మాట్లాడేందుకు బీజేపీ ఆలోచిస్తోందని, కానీ వీరి కంటే ముందు భారత్ ఎలా ఉందో ఇప్పుడు అలాగే తిరిగి మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ సందర్భంగా ద్రోణాచార్యుడు, ఏకలవ్యుడి కథను రాహుల్ సభలో వినిపించారు. ద్రోణాచార్యుడు ఏ విధంగా అయితే ఏకలవ్యుడికి కీలకమైన బ్రొటనవేలు తీసుకున్నాడో అలాగే బీజేపీ ఇప్పుడు దేశ ప్రజల వేలును తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని రాహుల్ విమర్శించారు. అదానీకి ధారావిని రాసిస్తారని, ఇందుకోసం అక్కడి చిన్న వ్యాపారుల బొటనవేలు తీసేస్తారని బీజేపీని ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యానించారు. దేశంలో నిజాయితీగా వ్యాపారం చేసుకునే వ్యాపారుల వేళ్లను అదానీ కోసం తీసేసుకుంటారన్నారు. లేటరల్ ఎంట్రీ పేరుతో పేదల వేళ్లు తీసేసుకుంటున్నారని విమర్శించారు. ఏకలవ్యుల తరహాలో దేశంలో యువత వివిధ పరీక్షల కోసం సిద్ధమయ్యే వారని, ఉదయం లేచి పరుగులు తీసేవారని, కానీ అగ్నివీర్ తెచ్చి వాళ్ల వేలు కోసేశారన్నారు. ఇవాళ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారని, వాళు మద్దతుధర అడుగుతుంటే అదానీ, అంబానీ కోసం వాళ్ల వేళ్లు కోసేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. దేశంలో గుత్తాధిపత్యం ఉండాలని, అగ్నివీర్ ఉండాలని రాజ్యాంగంలో ఎక్కడా రాసిలేదన్నారు. హత్రాస్ లో బాలిక ను గ్యాంగ్ రేప్ చేసిన వాళ్లు బయట తిరుగుతున్నారని, కానీ బాలిక కుటుంబాన్ని ఇంట్లో పెట్టి నిర్బంధించారన్నారు. గ్యాంగ్ రేప్ కు గురైన బాలిక అంత్యక్రియలు కూడా జరగనివ్వలేదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న యూపీలో రాజ్యాంగం అమలు కావడం లేదని, మనుస్మృతి అమలవుతోందన్నారు. హత్రాస్ బాలిక కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించకపోతే ఇండియా కూటమి స్వయంగా ఆ పని చేస్తుందన్నారు. సంభాల్ లో మసీదు వివాదం జరిగితే ఐదుగురు దీంతో సంబంధం లేని అమాయకుల్ని కాల్చిచంపేసారని రాహుల్ ఆరోపించారు. ఓ మతాన్ని మరో మతంతో గొడవలు పెట్టాలని, దళిత కుటుంబాన్ని ఇంట్లో నిర్బంధించాలని రాజ్యాంగంలో ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దేశంలో రాజ్యాంగం అమలు చేయాలనేది ఇండియా కూటమి డిమాండ్ అన్నారు. బీజేపీ ఎవరెవరి వేళ్లను ఎక్కడ కోసిందో తాము కుల గణన చేసి నిరూపిస్తామన్నారు. అలాగే 50 శాతం రిజర్వేషన్ల గోడను కూడా ఇక్కడే బద్దలు కొడతామన్నారు.

## టీడీపీ సరికొత్త రికార్డు

73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా..ఇందులో 85 వేల మంది తెలంగాణ రాష్ట్రం నుంచి పొందారు. ఇప్పటి వరకు జరిగిన నమోదులో 54 శాతం మంది కొత్త వారు సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదులో 1.18 లక్షలతో రాజంపేట మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు సిటీలో 1.06 లక్షలు, కుప్పంలో 1.04 లక్షలు, పాలకొల్లులో 1.02 లక్షలు, మంగళగిరిలో 90 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ కార్యక్రమంపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ కార్యక్రమంతో పార్టీ బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని సీఎం అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలని చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. స్కిల్ డవలెప్మెంట్, అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో అందించడం ద్వారా ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సిఎం అన్నారు. కేవలం వెల్ఫేర్ మాత్రమే కాకుండా కార్యకర్తల తలసరి ఆదాయం పెంపుకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిఎం తెలిపారు. కష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్ధతిలో పదవులు ఇవ్వడంతో పాటు...ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందన్నారు. అనంతరం పార్టీకి చెందిన ఇతర విభాగాల పని తీరుపైనా చంద్రబాబు సమీక్షించారు.

ముగ్గురు మంత్రులకు పెండింగ్ బిల్లుల సమస్య
పరిష్కార బాధ్యత

గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నీరు చెట్టు, నరేగా బిల్లులను నిలిపివేసిందని, ఇప్పటికే కొంత మేర బిల్లులు ఇచ్చామని....మిగిలిన మొత్తం కూడా త్వరలో చెల్లిస్తామని సిఎం చెప్పారు. నాడు పనులు చేసి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నవారి సమస్యల పరిష్కారాన్ని ముగ్గురు మంత్రులకు అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు ఈ అంశంపై ఎప్పటికప్పుడు చర్చించి....ప్రభుత్వం నుంచి నిబంధల ప్రకారం బిల్లులు మంజూరు అయ్యేలా చూసే బాధ్యతను అప్పగించారు.

## ఎమర్జెన్సీతో దేశాన్ని జైలుగా మార్చిన కాంగ్రెస్

15 మంది చురుకైన మహిళా సభ్యులు ఉన్నారని, వారు రాజ్యాంగాన్ని రూపొందించడంలో గణనీయంగా సహకరించారని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. భారతదేశం తన ప్రజాస్వామ్య ప్రయాణం ప్రారంభంలోనే మహిళలకు ఓటు హక్కును కల్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. లింగ సమానత్వానికి దేశం యొక్క నిబద్ధతను గుర్తుచేసిన ప్రధాని మోదీ.. భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి నమూనాను అనుసరిస్తోందన్నారు. రాష్ట్రపతి ముర్ము ఎన్నికను దీనికి ఉదాహరణగా చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశ హోదాను సాధిస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందులో భాగస్వాములయ్యేలా దేశ ప్రజలకు తగిన స్ఫూర్తి అందించామన్నారు. భారతదేశ వ్యవస్థాపక నాయకుల వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ, వివిధ భౌగోళిక ప్రాంతాల నుండి రాజ్యాంగ సభ సభ్యులు వచ్చారని, భిన్నత్వంలో దేశం యొక్క ఏకత్వానికి ప్రతీకగా దీన్ని మోడీ పేర్కొన్నారు. భారత దేశ ఐక్యతకు అడ్డంకిగా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేశామన్నారు. ప్రస్తుతం జమిలి ఎన్నికలను కూడా దేశ ఐక్యతా ప్రయత్నాల్లో భాగంగానే చూస్తున్నామన్నారు. ఎమర్జెన్సీతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని జైలుగా మార్చేసిందని ప్రధాని మోడీ ఆరోపించారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో 55ఏళ్లు దేశాన్ని ఒకే కుటుంబం పాలించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. వారి నీచ రాజకీయాల గురించి దేశానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుటుంబం ఏ రాయిని వదిలిపెట్టలేదని ఆయన అన్నారు. ఆచార్య కృపలానీ, జయప్రకాష్ నారాయణ వంటి నేతల సలహాల్ని కూడా నెహ్రూ పట్టించుకోలేదన్నారు.

## ఇళ్ల కూల్చివేతలా?

కుటుంబంలో జరిగితే, అంగీకరించగలరా..? రాహుల్ గాంధీ జీ అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా నిలదీశారు. పట్టింపు, మానవత్వం లేని ప్రభుత్వాలే ఇలాంటి చర్యలకు పాల్పడుతాయని మండిపడ్డారు. తెలంగాణలో ఇంట్లో ఇద్దరు మహిళలు ఉండగానే.. బుల్డోజర్లతో ఆ ఇండ్లను కూలగొట్టారు. మరి వారి భౌతిక భద్రతకు ఎవరూ బాధ్యత వహిస్తారని నిలదీశారు. పేదలకు ప్రేమ పంచుతాం అనడం అంటే ఇదేనేమో అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

మరోవైపు, గురుకులాల అంశంపైనా కేటీఆర్ స్పందించారు. బీఆర్ఎస్ గురుకుల బాటతో కాంగ్రెస్ సర్కారులో ఎట్టకేలకు చలనం వచ్చిందన్నారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చి.. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని మండిపడ్డారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారంటూ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రిలో బెడ్ల కోసం పోటీ అంటూ ఎద్దేవా చేశారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు .. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫోటోలకు పోజులు ఇవ్వడం కాదు-పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు-గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి- గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి. ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అంటూ సోషల్ మీడియా వేదిక వ్యాఖ్యానించారు కేటీఆర్.

## అడ్డుగా 125 పిటిషన్లు

బదిలీ చేయాలంటూ రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ సంచలనాలు రేపుతోంది. ఈ పిటిషన్ పై స్పందించిన సుప్రీంకోర్టు.. ఇప్పటివరకూ జగన్ ఆస్తుల కేసుల అప్ డేట్ ఇవ్వాలని సీబీఐ, ఈడీకి ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఈ రెండు సంస్థలు తమ నివేదికలు సమర్పించాయి. వీటిలో జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణకు పలు అడ్డంకులు ఎదురవుతున్నాయని సుప్రీంకోర్టుకు ఇచ్చిన నివేదికలో సీబీఐ పేర్కొంది. ముఖ్యంగా కింది స్థాయి కోర్టుల నుంచి సుప్రీంకోర్టు వరకూ దాఖలైన 125 పిటిషన్లే ఇందుకు కారణమని తెలిపింది. ఇందులో డిశ్చార్జ్ పిటిషన్లే ఎక్కువగా ఉన్నాయి. జగన్ పై నమోదైన 11 కేసుల్లో 120 ఛార్జిషీట్లు వేశామని తెలిపిన సీబీఐ.. 861 మంది సాక్ష్యులుగా ఉన్నట్లు వివరించింది. అలాగే ట్రయల్ కోర్టుల్లో వీటిపై 86 పిటిషన్లు దాఖలయ్యాయని, ఇవన్నీ విచారణకు నోచుకోక పెండింగ్ లో ఉన్నట్లు తెలిపింది. ఇందులో ఒక్క జగన్ దాఖలు చేసిన 11 డిశ్చార్జ్ పిటిషన్లు ఉన్నట్లు తెలిపింది. అలాగే హైకోర్టులో 40 పిటిషన్లు దాఖలైతే వాటిలో 27 పెండింగ్ లో ఉన్నట్లు సీబీఐ తెలిపింది. సుప్రీంకోర్టులో సైతం 15 పిటిషన్లు దాఖలైతే అందులో 12 పెండింగ్ లో ఉన్నట్లు సీబీఐ వివరించింది. దీన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టును సీబీఐ కోరింది.

## శబరిమలలో భారీ వర్షాలు !

కాళ్లకురిచ్చి, అరియలూర్, పెరంబలూర్, తిరుచిరాపల్లి, పుదుక్కోట్టై, రామనాథపురం, శివగంగ, తూత్తుకూడి జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తోన్నాయి. ఇదే తీవ్రత అటు కేరళలోనూ నెలకొంది. మూడు జిల్లాలకు వాతవరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం, కొల్లం, పత్తినంథిట్ట జిల్లాల్లో వచ్చే రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. సముద్రంపై చేపలవేటకు వెళ్లకూడదని సూచించింది. వచ్చే రెండు రోజుల్లో తిరువనంతపురం, కొల్లం, పత్తినంథిట్ట జిల్లాల్లో 115.6 నుంచి 204.4 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. అళప్పుజ, కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో 64.5 నుంచి 115.5 మిల్లీ మీటర్ల మేర వర్షం పడొచ్చని పేర్కొంది. ఈ మూడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల తీవ్రత శబరిగిరులపైనా తీవ్రంగా పడింది. ఏకధాటిగా వర్షాలు పడుతున్నాయి ఇక్కడ. ఫలితంగా అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులు ఇక్కట్లకు గురి అవుతున్నారు. వర్షాల తీవ్రతకు కల్వర్టులు పొంగిపొర్లడం, కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడటం, వంటి సంఘటనలు చోటు చేసుకుంటోన్నాయి. శబరిమలో అత్యధిక వర్షపాతం నమోదైంది. సన్నిధానం- 68, నీలక్కల్- 73, పంబ- 12.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. వర్షాల కారణంగా పంబ నదీ పొంగిపొర్లుతోంది. భారీగా వరదపోటుకు గురైంది. నదిలో పుణ్యస్నానాలను ఆచరించే భక్తులకు అప్రమత్తంగా ఉండాలంటూ స్థానిక సిబ్బంది, పోలీసులు మైకుల ద్వారా హెచ్చరిస్తోన్నారు. ఇలాంటి పూర్తి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ అయ్యప్ప స్వామిని భారీ సంఖ్యలో దర్శించుకుంటోన్నారు భక్తులు. భక్తి ప్రపత్తులతో ఇరుముడిని స్వామివారికి సమర్పించుకుంటోన్నారు. శుక్రవారం రాత్రి నాటికి 78, 483 మంది భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.

## రాజధానిలో రోడ్ల నిర్మాణాలు

విజయవాడ వెస్ట్ బైపాస్ పనులను కూడా మంత్రి పరిశీలించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులకు పలు సూచనలు చేసారు.ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

ప్రయివేట్ ఆస్తులకు పెద్దగా నష్టం లేకుండా రోడ్ల డిజైన్లు
అమరావతి కేపిటల్ సిటీ నుంచి చెన్నై - కోల్ కతా 16వ నెంబర్ జాతీయరహదారికి అనుసంధానం చేసేందుకు

E 11, E13 రోడ్లను పొడిగిస్తున్నారు...రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని రాజధానిలో రోడ్ల నిర్మాణం చేస్తున్నాం.దానికి తగినట్లుగా సీడ్ కేపిటల్ నుంచి E11, E13,రోడ్లను జాతీయ రహదారికి కలిపేలా డిజైన్లు సిద్ధం చేస్తున్నాం.రాజధాని కోసం 58 రోజుల్లో 34 వేల ఎకరాల భూమి రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు.గత ప్రభుత్వం రాజధాని లేకుండా మూడు ముక్కలాట ఆడింది..కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణానికి ఉన్న ఇబ్బందులను తొలగించుకుంటూ వచ్చాం.ఇప్పటికే 22 వేల కోట్ల విలువైన టెండర్లకు అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు మంత్రి నారాయణ...మరో 20 వేల కోట్లకు వచ్చే సోమవారం జరిగే సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తీసుకుంటామన్నారు..217 చదరపు కి.మీ ల పరిధిలో ఈస్ట్ నుంచి వెస్ట్ కు 16 రోడ్లు,నార్త్ నుంచి సౌత్ కి18 రోడ్లు వస్తున్నాయి..ఈ రోడ్లలోనే ఉన్న E 11, E13 లను పొడిగిస్తున్నామన్నారు...ప్రయివేట్ ఆస్తులకు ఎక్కువగా ఇబ్బంది లేకుండా అటవీ భూములున్న ప్రాంతాల నుంచే ఈ రోడ్లను అనుసంధానం చేస్తున్నామన్నారు...కొద్దిగా ఇళ్లు నష్టపోతున్న వారితో అధికారులు,ప్రజాప్రతినిధులు చర్చించి వారికి న్యాయం చేస్తారన్నారు మంత్రి..ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా రోడ్ల నిర్మాణాలు చేస్తాం..ఈ రెండు రోడ్లపై గంటకు 80 నుంచి100 కిమీ వేగంతో వెళ్ళేలా డిజైన్ చేశారన్నారు..

వెస్ట్ బైపాస్ కు కేపిటల్ సిటీ రోడ్లతో కనెక్టవిటీ..
విజయవాడ వెస్ట్ బైపాస్ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయి...అమరావతి రాజధాని మీదుగా వెళ్తున్న ఈ రోడ్డులో ప్రతి కిలోమీటర్ కు కేపిటల్ రోడ్డులతో కనెక్టవిటీ ఉంటుంది...దానికి తగినట్లుగా నిర్మాణం పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు..వెస్ట్ బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా కృష్ణా నదిపై నిర్మించిన బ్రిడ్జిని మంత్రి పరిశీలించారు.

## ఐసీయూలోనే అద్వానీ

అధ్యక్షుడికి సలహాదారుగా నియామకం అయ్యారు. ఢిల్లీలో మెట్రోపాలిటన్ కౌన్సిల్‌కు మధ్యంతరం జరిగిన ఎన్నికల్లో 1966లో కార్పొరేషన్ ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1970లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఇక.. ఆ తర్వాత మీసా చట్టం కింద 1975లో అరెస్ట్ అయ్యారు. జైలుకు సైతం వెళ్లారు. ఇక 1977లో జనతా పార్టీ తరఫున పోటీ చేసి మొరార్జీ దేశాయ్ ప్రభుత్వంలో సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ రెండు పార్టీల కలయికతో భారతీయ జనతా పార్టీ పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. బీజేపీ ప్రభుత్వంలో మూడు సార్లు కేంద్ర హోంమంత్రిగా పనిచేశారు. భారత ఉప ప్రధానిగానూ ఆయన ఎన్నికయ్యారు. అద్వానీ చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనను భారత రత్నతో సత్కరించింది.

## విభజన హామీలు

పట్టుకుని వేలాడుతున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటివి సాధించడం ద్వారానే ఏపీ అభివృద్ధి సాకారం అవుతుందని తేల్చి చెప్పారు. షర్మిల డిమాండ్లు ఇవీ.. ం రాజధాని అమరావతికి ఆర్థిక సాయం ం బుందేల్ ఖండ్ తరహాలో వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ం ఏపీలో మౌలిక సదుపాయాల కల్పన ం పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు ం కడప స్టీల్, దుగ్గరాజుపట్నం పోర్టుల నిర్మాణం ం రైల్వే జోన్, పెట్రోలియం యూనివర్సిటీ ం విశాఖ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ం విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ ం హైదరాబాద్ నుంచి విజయవాడకు ర్యాపిడ్ రైల్ ఇవన్నీ.. విభజన చట్టంలోని షెడ్యూల్ 13లో పొందపరించినవేనని, గత యూపీఏ హయాంలో ఇవన్నీ హామీలు రాష్ట్రానికి ఇచ్చారని.. వీటిని సాధించడం ద్వారానే ఏపీ అభివృద్ధి చెందుతుందని షర్మిల తెలిపారు. వీటిని సాధించి ఉంటే.. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగేదని పేర్కొన్నారు. కానీ, వీటిని వదిలేసి.. తప్పు చేస్తున్నారని తలా పాపం తలా పిడికెడు అన్నట్టుగా చంద్రబాబు, జగన్‌లు ఏపీని నాశనం చేస్తున్నారని షర్మిల మండి పడ్డారు.హామీలు సాధిస్తే.. ం పదేళ్లలో ప్రత్యేక హోదా వచ్చి ఉంటే పన్నుల్లో రాయితీలు వచ్చేవి. ంవేల సంఖ్యలో కొత్త పరిశ్రమలు వచ్చేవి. ం లక్షల్లో ఉపాధి అవకాశాలు లభించేవి. ం పోలవరం ప్రాజెక్టు పూర్తయి ఉంటే రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేది ం విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ నిర్మాణం జరిగితే ప్రధాన నగరాలుగా అభివృద్ధి చెందేవి- అని షర్మిల పేర్కొన్నారు. బీజేపీ మోసం.. ఏపీని బీజేపీ నిండా ముంచేసిందని షర్మిల విమర్శించారు. పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన బీజేపీ.. కనీసం ఈ ఊసు కూడా ఎత్తడం లేదని మండిపడ్డారు. 25 మంది ఎంపీలు ఇస్తే హోదా ఎందుకు ఇవ్వరో చూస్తాంటూ శపథం చేసిన జగన్ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేశారని నిప్పులు చెరిగారు.

## జగన్ తరువాత చిన్నమ్మే !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలో పెను ప్రకంపనలు సృష్టించింది. ఆయన రీసెంట్ మూవీ పుష్ప టూ ఒక వైపు టాప్ లెవెల్ లో దూసుకుపోతున్న వేళ అల్లు అర్జున్ అరెస్ట్ అన్నది అతి పెద్ద సంచలనమే అయింది. ఇక అల్లు అర్జున్ అరెస్ట్ రాజకీయంగా కూడా రంగు తీసుకుంది. ఆయన అరెస్ట్ విషయంలో తెలంగాణాలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద విపక్షాలు విరుచుకుపడ్డాయి. బీఆర్ఎస్ తెలంగాణాలోని బీజేపీ వంటి పార్టీలు అయితే రేవంత్ రెడ్డి మీద డైరెక్ట్ ఎటాక్ చేశాయి. అదే సమయంలో కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి బీజేపీ సీనియర్ నేత అశ్విని వైష్ణవ్ కూడా అల్లు అర్జున్ అరెస్ట్ ని తప్పుపడుతూ రేవంత్ రెడ్డి మీద ఘాటు విమర్శలు చేశారు. క్రియేటివిటీ ఫీల్డ్ మీద మొదటి నుంచి కాంగ్రెస్ కి చిన్న చూపే ఉందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక ఏపీలో చూస్తే వైసీపీ ఈ విషయం మీద గట్టిగానే రియాక్ట్ అయింది ఏకంగా వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ అయితే ఈ అరెస్ట్ ని ఖండించారు. ఇది పూర్తిగా తప్పు అన్నట్లుగా ట్వీట్ చేశారు. నిజానికి జగన్ నుంచి ఇలాంటి ట్వీట్లను ఎవరూ ఆశించలేరు. ఆయన ఈ తరహా విషయాల మీద అతి తక్కువగా స్పందిస్తూంటారు. కానీ ఆయన రియాక్టు కావడం అంటే దాని వెనక సీనియర్ నేత శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఉన్నారని అంటున్నారు. ఈ సమయంలో అల్లు అర్జున్ విషయంలో ఖండిస్తే బలమైన ఒక సామాజిక వర్గం కొంతలో కొంత పాజిటివ్ గా వైసీపీ వైపు ఉంటుందన్న సూచనలతోనే ఆయన ఇలా చేసారు అని ఒక గాసిప్ అయితే ఉంది. ఇక బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు గుడివాడ అమరనాథ్ వంటి వారు కూడా అల్లు అర్జున్ అరెస్ట్ ని తీవ్రంగా ఖండించారు. ఏది ఏమైనా ఏపీ మొత్తానికి వైసీపీ మాత్రమే దీని మీద రియాక్ట్ అయింది అని అంటున్నారు. టీడీపీ నుంచి ఎవరూ ఖడించలేదు. అయితే చంద్రబాబు అల్లు అరవింద్ తో అల్లు అర్జున్ తో ఫోన్ లో మాట్లాడారని ప్రచారం సాగింది. ఇక ఏపీలో చూస్తే పార్టీ అధినేతలలో జగన్ తరువాత బీజేపీకి చెందిన రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అల్లు అర్జున్ అరెస్ట్ ని ఖండించారు. అల్లు అర్జున్ వచ్చినపుడు జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది అంటే దానికి కారణం అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని ఒక హీరో మీదకు నెట్టడమేంటి అని ఆమె ఆగ్రహించారు. ఈ విషయంలో అల్లు అర్జున్ ని అరెస్ట్ చేయడం ఏ మాత్రం సహేతుకం కాదని ఆమె అన్నారు. ఇక ఏపీలో చూస్తే కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉంటూ ప్రతీ చిన్న విషయం మీద ట్వీట్ చేసే వైఎస్ షర్మిల మాత్రం సైలెంట్ గానే ఉన్నారు. ఎందుకంటే తెలంగాణాలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. పైగా రేవంత్ రెడ్డిని అన్నా అంటూ కొత్త రాజకీయ బంధాన్ని ఆమె కలుపుకున్నారు. వామపక్షాలు అయితే ఏ విధంగానూ రెస్పాండ్ కాలేదు. మొత్తంగా చూస్తే జగన్ తరువాత చిన్నమ్మే ఏపీలో బాహాటంగా అల్లు అర్జున్ అరెస్ట్ ని ఖండించారు అని చెప్పాలి. ఏపీలో టీడీపీ జనసేన బీజేపీ అధికార కూటమిలో ఉన్నాయి. ఇందులో బీజేపీ మాత్రమే రియాక్ట్ కావడం అంటే రాజకీయంగా అది కూడా చర్చగానే ఉంది.

### రాయవరం మండల నీటి సంఘాల

## ఎన్నికలు ప్రశాంతం





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలంలోని సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు శనివారం సజావుగా ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 12 గ్రామాలు ఉండగా మూడు చెల్లూరు, వెంటూరు, కూర్మాపురం గ్రామాలలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఎన్నికల అధికారులు నిర్వహించారు. మండలంలోని జరిగిన మూడు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా అయినట్లు ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన , తాసిల్దార్ ఐపీ శెట్టి, కపిలేశ్వరపురం ఎంపీడీవో ఏ రత్నకుమారి తెలియజేశారు. చెల్లూరు అధ్యక్షులుగా బలుసు వీర వెంకట, ఉపాధ్యక్షులు రిమ్మలపూడి సత్యనారాయణ, కూర్మాపురం కొరిపెల్ల వెంకట సత్య శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చుంద్రు గోవిందరాజు, పసలపూడి నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శాఖ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సాగునీటి వినియోదారుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు అందరికీ ఆయా సంఘాల ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రలను అందజేశారు.

### తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని

## నిలబెట్టిన ఎన్టీఆర్

**రామచంద్రపురంలో ఘనంగా ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలు**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**




**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన స్వర్గీయ నందమూరి తారక రామారావు భావితరాలకు ఆదర్శనీయుడని, ఆయనను స్మరించుకోవడం ఆనందకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.చలన చిత్ర నటుడిగా జీవితాన్ని ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఎన్టీఆర్ వజ్రోత్సవాలు డైమండ్ జూబ్లీ వేడుకలు రామచంద్రపురంలో శనివారం మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ అందరి గుండెల్లో ఉంటారని గుర్తు చేశారు.

కృషి ఉంటే మనుషులు

రుషులవుతారు,మహా పురుషులౌతారు అనే మాటలు స్వర్గీయ ఎన్టీ రామారావుకు సరిపోతాయి అనడం అతిశయోక్తి కాదన్నారు.పేదవారే నా దేవుళ్ళు సమాజమే నాదేవాలయం అంటూ కాషాయ వస్త్రాలు ధరించి ప్రజా క్షేమ%శీ% కోసం దీక్ష పూనారని గుర్తు చేశారు.తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అంటూ 1982 లో తెలుగుదేశం పార్టీ స్థాపించి రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించారన్నారు. రాజకీయాలకు వన్నె తెచ్చి తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని భారత దేశానికి చాటి చెప్పారన్నారు. నటసార్వభౌమ్య బిరుదుతో సుమారు 330 పైగా సినిమాల్లో, బహు భాషల్లో నటించి మెప్పించారని మంత్రి సుభాష్ కొనియాడారు. కూటమి సీనియర్ నాయకులు,మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో పార్టీ పెట్టిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారని అన్నారు.నిరుపేదల ఆకలి తీర్చేందుకు కిలో 2 రూపాయలకే బియ్యం ప్రవేశపెట్టి, స్త్రీలకు ఆస్తిలో సమానహక్కు కోసం చట్టం చేశారని గుర్తు చేశారు.ఎన్టీఆర్ గొప్పనటుడుగా, మనసున్న మంచి మనిషిగా తన జీవితాన్ని జీవించారన్నారు. పురాణ పురుషుల పాత్రలుల్లో నటించి కలియుగ దైవంలా ప్రతి ఇంట ఆరాధింపబడ్డ గొప్ప నటుడుగా కీర్తించబడ్డారన్నారు.ఈ సందర్భంగా గొప్ప నటుడను,రాజకీయ వేత్తను స్మరించుకోవడం చాలా ఆనందకరమని, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటికీ అదే విలువలతో పేదల పక్షాన పనిచేస్తుందని వాసంశెట్టి సత్యం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు ఇంధన పొదుపు వారోత్సవాలలో

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి





అమలాపురం, **విశ్వంవాయిస్ న్యూస్** విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు అని విద్యుత్ పొదుపుగా వాడి ఆధాచేస్తూ భావితరాలకు ఇంధన వనరులపై భరోసాను కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్ట రేట్ నుండి గడియారపు స్తంభం వరకు నిర్వహించి న ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ నందు జండా ఊపి ప్రారంభించగా ట్రాన్స్కో సిబ్బంది ఇంధనాన్ని ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలనే నినాదాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే భావితరాలకు సహజ వనరులను అందిం చేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా ఇంధన పొదుపును ఆచరించాలని స్పష్టం చేశారు.నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరికి ఇంధన పొదుపు పట్ల అవగాహన ఎంతైనా అవసరమని తెలిపారు. ఇంధన సంరక్షణ సామర్థ్యాలు, ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు ఈ ఇంధన పొదుపు వారోత్సవాలను ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ప్రతి ఏడాది ఇంధన పొదుపుకై వివిధ అంశాల పై కార్యక్రమా లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంధన వాడకం నిత్య కృత్యంగా వాహనాలు నడవ డానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడు తున్నదన్నారు. మూడు నక్షత్రాలు నుండి ఐదు నక్షత్రాలు రేటింగ్ కలిగిన విద్యుత్ గృహోపకరణాలు వినియోగించడం ద్వారా 30 శాతం విద్యుత్తును ఆదా చేయవచ్చునని ఆమె తెలిపారు. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించ డానికి డిసెంబర్ 14న ప్రతి ఏడాది జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నద న్నారు. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నామని. అను నిత్యం గృహోపక రణాలు అయిన లైటు, ఫ్యాను, టీవీ, సెల్ఫోన్, మిక్సీ, గ్రైం డర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తోం దన్నారు నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకున్నాయ న్నారు. ఇంధన వృథాను అరికట్టడంపై అవగాహన పెంపొం దించడం ఇంధన పొదుపు దినోత్సవ ప్రధాన లక్ష్యం అన్నారు. ఇష్టారాజ్యంగా, ఇబ్బడి ముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవి ష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నదని. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒ క్కరి బాధ్యతగా మారిందని. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకా రమేనన్నారు. అందుకే సంప్ర దాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదన్నారు. ట్రాన్స్కో ఎస్ ఇ .ఎస్ రాజబాబు ప్రసంగిస్తూ ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోందని,ఈనేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యతగా మారిందన్నారు. జనాభా పెరుగుదలతో పాటే పెట్రోలు, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోందన్నారు. ఒక రకంగా ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించే వే ఇంధన వనరులన్నారు. అందుకే అభివృద్ధి చెందు తున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిందన్నారు. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకు పోతున్నాయని, ఇలాంటి ఇంధన వనరులను రక్షించుకోవడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారిందన్నారు. సంప్రదాయ ఇంధన వనరు లైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయని, వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదని ప్రస్తుతం మనం చేస్తున్న వృథా భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుందన్నారు. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, విద్యుత్ వనరులపై ఆధారపడాలని. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బ యోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవి ష్యత్తు తరాలకు మేలు చేసిన వారమవు తామన్నారు. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా పునరుత్పాదక ఇంధన వనరులు, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో డిజిలు రవికుమార్ పుల్లయ్య ఏఈ రవి కుమార్ ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.

### ఈ లోకానికి ఏసుక్రీస్తు

## బోధనలు శిరోధార్యం



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈ లోక జనుల పాప విముక్తికి, పరలోక రాజ్య ప్రవేశానికీ ఏసుక్రీస్తు బోధనలే శిరోధార్యమని "చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ" వ్యవస్థాపక అధ్యక్షులు మొండి రవికుమార్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ క్రీస్తు బోధనలను విశ్వసించి, వాటిని అనుసరించాలని ఆయన సూచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని అంబేద్కర్ నగర్ లోని పాస్టరు పులి సీమోనుకు చెందిన క్రీస్తు ప్రార్థనా మందిరంలో సీమోను అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ ప్రపంచ మానవాళికి ప్రేమ, సహనం, త్యాగం, దైవ చింతన గురించి పరిచయం చేసిన ఏసుక్రీస్తు బోధనలు శిరోధార్యం అన్నారు. మన సమాజంలోని ప్రతీ ఒక్క అనాథలను అక్కున చేర్చుకొని సేవ చేయడం క్రీస్తు భోధనల నుండే తాము తెలుసుకొని ఆచరిస్తున్నామని ఆయన వెల్లడించారు. తమ రోటరీ చేయూత భవన్ ద్వారా 45 మంది అనాథలు, నిరుపేద బాలురకు విద్య, వైద్యం, వసతి సౌకర్యాలను అందిస్తున్నామని, తలసేమియా చిన్నారులకు అండగా ఉండడం కోసం ఇప్పటికే అనేక రక్త దాన శిబిరాలను నిర్వహించామని, విభిన్న ప్రతిభావంతులు తమ కాళ్ళ మీద తాము నిలబడి సుఖ జీవనం సాగించేందుకు 23 మందికి స్వయం ఉపాధి దుకాణాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించామని, ఎంతో మంది అభాగ్యులకు వైద్య సహాయాన్ని అందజేసామని, నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతీ రోజూ 300 మంది రోగులకు, వారి సహాయకులకు ఆదిత్య విద్యా సంస్థల అధినేతలు నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మిరాజ్యం సంయుక్త ఆర్థిక సహకారంతో నిత్యాన్నదానం చేస్తున్నామని, ఇవే కాకుండా తమ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలతో అభాగ్యులను ఆదుకోవడమే కాకుండా పర్యావరణ హిత సమాజం కోసం కృషి చేస్తున్నామని మొండి రవికుమార్ తెలిపారు. చేయూత ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణమూర్తి మాట్లాడుతూ మీలో ఎవరికైనా ఎటువంటి సహాయం అవసరం అయినా మా చేయూత సంస్థ తలుపు తట్టాలని పిలుపు నిచ్చారు. ఈ క్రిస్మస్ వేడుకల ముగింపులో 50 మంది పేద మహిళలకు చీరలను మొండి రవికుమార్, చింతా నారాయణరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేయూత కమ్యూనిటీ వ్యవహారాల చైర్మన్ వర్మ, చేయూత భవన్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్ పవన్ కళ్యాణ్, ఘని నాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు.

## మురమండ నీటి సంఘం ఏకగ్రీవం




**కడియం, విశ్వంవాయిస్ న్యూస్ :** కడియం మండలంలోని మురమండ నీటి సంఘం ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఎన్నిక ఏకగ్రీవ మయ్యింది. నీటి సంఘం పరిధిలోగల మురమండ, మాధవరాయుడుపాలెం, జేగురుపాడు, మెర్నిపాడు, వెలగతోడు గ్రామాలకు సంబంధించి 12 మంది సభ్యులు ఉండగా నామినేషన్లు గడువు పూర్తయ్యేసరికి ఒక్కొక్కరు మాత్రమేమిగిలారు.దీనితో నీటి సంఘం సభ్యులు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు మండల అభివృద్ధి అధికారి కె. రమేష్ తెలిపారు. డైరెక్టర్లుగా పుట్టా మాచర్రావు, వెలుగుబంటి బుల్లి సత్తిరాజు, బొడ్డు ప్రసాద్, నర్సిపూడి మాచర్రావు, చాట్రాది వీర వెంకట సత్యనారాయణ, గన్ని రామారావు (పెదబాబి), కలిదిండి సూర్యనారాయణ, పాలచర్ల శ్రీనివాస్, వేగుళ్ళ శ్రీనివాస్, హనుమంతు హరి నారాయణ, చలికి కఅప్పారావు, దేవళ్ళ రామలింగేశ్వరరావు (రాముడు) లు ఎన్నికయ్యారు. స్థానిక సమాచారం మేరకు గన్ని రామారావు (పెదబాబి ) ని అధ్యక్షులు గా ఎన్నుకోనున్నారు.



### శ్రీ భీమేశ్వర స్వామికి

## వెండి కావచని బహూకరణ

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారమ శ్రీ భీమేశ్వర స్వామి వారి జన్మదినం పర్వదిన సందర్భంగా ఇంద్రగంటి ఆంజనేయ శర్మ కుమార్తె కొమరిగిరిపట్నం వాస్తవ్యులు ఎం ఎస్ .దీప్తి శ్రీ మాణిక్యాంబ అమ్మవారికి సుమారు 2 కేజీల వెండి కవచని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి అయిన అల్లు వెంకట దుర్గ భవాని అందజేసారని తెలియజేసారు.




## ఏకగ్రీవంగా నీటి సంఘం ఎన్నికలు


### ఏడిద నీటి సంఘం అధ్యక్షులుగా కొలుపాటి బాబు

**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏడిద నీటి పారుదల సంఘం అధ్యక్షులుగా కొలుపోటి సత్యనారాయణ(బాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా తాపేశ్వరానికి చెందిన ముత్యాల పట్టాభిరామయ్య చౌదరితో బాటు 10మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరంతా ఎన్డీయే కూటమి తరపున పోటీ చేశారు. ఏడిద తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీర్రాజు ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.



### నీటి సంఘం అధ్యక్షునిగా బండారు వీరబాబు

## వరుసగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నిక



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా బండారు వీరబాబు కొత్తపేట రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా బండారు వీర రాఘవులు (వీరబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల యందు జరిగిన రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారి మాధవరపు వెంకట రామారావు పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలలో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలలో అధ్యక్షునిగా బండారు వీరబాబు. ఉపాధ్యక్షులుగా చోడే రామకృష్ణలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నీటి సంఘం అధ్యక్షునిగా బండారు వీరబాబు వరుసగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్ని కావడంతో హ్యాట్రిక్ సాధించారు. సభ్యులుగా ముద్రగడ పణిరాజు, ఆదిన సూర్యనారాయణమూర్తి, ఎలిశెట్టి వీర్రాజు,చోడే రామకృష్ణ, దేగల వెంకట గోపాలకృష్ణ, బండి చంద్రరావు, ఎర్రంశెట్టి వెంకన్నబాబు, సాధనాల ఈశ్వరరావు, కొమ్ముల నాగమణి, పల్లి పల్లపురాజు, బండారు వీర రాఘవులు, ఆనాల ధర్మయ్య సభ్యులుగా ఎంపికయ్యారు. వీరిని కొత్తపేట మండల పార్టీ అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాస్ ముత్యాల బాబ్జి బూసి జయలక్ష్మి భాస్కరరావు పల్లి ఏసు, యల్లమెల్లి జగన్మోహన్ గుబ్బల మూర్తి, విళ్ల మారుతి, కంఠం శెట్టి చంటి,పల్లికొండ సుధీర్, చిత్రపు ఆనంద్, పప్పుల బుజ్జి కడియం భాస్కరరావు, కముజు గంగాధరం,తమ్మన సాయి ప్రసాద్, కముజు శ్రీను నిమ్మకాయల చిన్న దంగేటి చంటి, పల్లి మోహన్ ,వరగన రాంబాబు,మండేపూడి వెంకటేశ్వరరావు కముజు గోపి పాలంగి ఆశీర్వాదం టి సీతారామరాజు తదితరులు నూతనంగా ఎన్నికైన నీటి వినియోగదారుల అధ్యక్ష ఉపాధ్యక్షులను,సభ్యులను అభినందించారు.

# ప్రతీ రక్తదాత ఒక రియల్ హీరో

### తొగరుమూర్తి

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజా రత్న కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ నెంబర్ తొగరుమూర్తి ఆధ్వర్యంలో రాజరత్నం బ్లడ్ సెంటర్ మరియు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఉద్యోగుల సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజారత్న ఫార్మా మెడికల్ స్టూడెంట్స్,ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు 55 మంది రక్తదానం చేసినారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ తొగరు మూర్తి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతీ రోజూ ఆపదసమయంలో రక్తం దొరకక 12,000 మంది చనిపోతున్నారు సంవత్సరంలో దాదాపు 20 లక్షల మంది చనిపోతున్నారు.135 కోట్లు జనాభా ఉన్న భారతదేశంలో ఇంతలా చనిపోవడానికి కారణం బ్లడ్ డొనేట్ చేయడానికి చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడమే కారణం. యువకులారా మీ హీరో ఒక సినిమా యాక్టర్ కావచ్చు లేదా మీ ఫాదర్ మదర్ టీచర్ లేదా మీ ఫ్రెండ్ మీరు వేరొకరికి హీరో కావాలంటే ఒక్కసారి రక్తదానం చేయండి మీరు మీరు మూడు కుటుంబాలకు నిజమైన దేవుడు హీరో అవుతారు.నేను 91 సార్లు రక్తదానం చేశాను విద్యార్థిని విద్యార్థులారా మానవతావాదులారా ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తొగరు మూర్తి పిలుపునిచ్చారు.ఒక్కసారి రక్తదానం చేస్తే అది ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని రక్తదానం చేయడానికి 18 నుండి 60 సంవత్సరములు వయసుగల ఆరోగ్యవంతమైన వారు సరిపోతారని తెలిపారు.రక్తదానం చేస్తే మన బాడీలో ఎక్కువగా ఉన్న ఐరన్ మొత్తం పోతుంది. మన శరీర బరువు నియంత్రణలో ఉండి క్యాన్సర్,గుండె పోట్లు వంటి అనేక వ్యాధులు వచ్చే అవకాశం చాలా తక్కువ అని తెలిపారు.అనంతరం రక్తదానం చేసిన విద్యార్థు లను అభినందిస్తూ బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కాకినాడ శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రాజారత్నం ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ కె. రామారావు,ఏ.వో రవీందర్,హెచ్ డి ఎఫ్ బ్యాంక్ మేనేజర్ జి.శ్రీనివాస్,విజయ్ కుమార్ అనిల్ కుమార్ ఉలిశెట్టీ బాబి,సూర్య ప్రకాష్ గునిశెట్టి రోహిణి కుమార్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



## 18న మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ మహోత్సవం

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 18వ తారీఖున మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐక్య క్రిస్మస్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జే.సాల్మన్ రాజు పిలుపునిచ్చారు. మండలంలో శనివారం చెల్లూరు గ్రామంలో బేతేల్ ప్రార్థన మందిరం వద్ద మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జే సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో మండలం పాస్టర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 18వ తారీఖున చెల్లూరులో జరగబోయే రాయవరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ మహోత్సవం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు డాక్టర్ డానియల్ పాల్, మండపేట నియోజకవర్గం శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త సురేష్ కుమార్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో ఉన్న సంఘాలతో దైవజనులందరూ ఐక్య క్రిస్మస్ మహోత్సవంలో తప్పనిసరిగా రావాలని తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న దైవజనులు తదితరులు పాల్గొన్నారు.



## మూడు స్థానలలో నీటి సంఘాల అభ్యర్థులుగా ఏకగ్రీవంగా వైసీపీ



**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** టీ.సి 132 స్థానాల్లో 129 స్థానాలు ఏకగ్రీవం చేసుకున్న కూటమి.సఖినేటిపల్లి వైఎస్ఆర్సిపి టీ.సి మూడు స్థానాలు లో విజయభేరి మోగించింది.మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మరియు సఖినేటిపల్లి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో విజయభేరి.సఖినేటిపల్లి మండలంలో నీటి సంఘంలో పోటీ చేసి విజయం సాధించారు. బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిడి చేసిన నందువల్ల టీ.సి లకు అధికారులు అంగీకరించి బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించారు.ఈ ఓటింగ్ పక్రియలో సఖినేటిపల్లి గ్రామంలో మూడు స్థానాల్లో విజయం సాధించారు. విజయ సాధించిన అభ్యర్థులు ఇంజేటి.స్వామి దాసు, కమెడీ రాజీవ్ భూషణ్, గొల్ల మందల సూర్య కిరణ్ లకు సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు,వైసిపి మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్,ఎంపీటీసీ బల్ల నోబుల్ ప్రభాకర్,ఎంపీటీసీ నల్లి రత్న కుమార్, వైసిపి గ్రామ అధ్యక్షులు నల్లి ప్రేమనందం, రాపాక సూరయ్య, రుద్రరాజు గంగరాజు, రుద్రరాజు రామరాజు, తాడి సహాదేవ్ మరియు వైసిపి నాయకులు అందరికీ అభినందనలు తెలియజేశారు.

### వైద్య విద్యార్థుల పరిశోధన కోసం

## మా మరణానంతరం దేహదానం చేస్తాం

### 48 మంది లైన్స్ క్లబ్ కాకినాడ మైత్రి సభ్యులు




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** లయన్స్ క్లబ్ కాకినాడ -మైత్రి సభ్యులు 48మంది తమ మరణాంతరం తమ దేహాలను రంగరాయ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగమునకు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం అంద చేస్తామని అందుకు సంబంధించి అంగీకార పత్రాలను రంగరాయ కాలేజీ పిన్సిపాల్, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిఎస్విఎల్ నరశింహంకి అంద చేశారు. ఈ సందర్భంగా నరశింహం మాట్లాడుతూ వైద్య విద్య పరిశోధనలకు దేహదానం ఎంతో అవసరమని, ప్రతీ 25 మంది విద్యార్థులు విద్యనభ్యసించడానికి, పరి శోధనలు చేయడానికి ఒక దేహం అవసరమని ఆయన అన్నారు. దేహదానంపై అవగాహన కల్పించుకుని ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులని, ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన లయన్స్ క్లబ్ కాకినాడ-మైత్రి సభ్యులకు, బాడీ డొనేషన్ చైర్మన్ డాక్టర్ బాదం బాలకృష్ణకు అభినందనలు తెలిపారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మూడు వందలకు మందికి పైగా ప్రమాణం చేశారని, అందులో 18మంది వారి కుటుంబ సభ్యులు మరణించిన వారి దేహాలను ఆర్ఎంసికి ఇచ్చారని తెలిపారు ఎ వెంకటలక్ష్మి, కె మంగతాయారు, పివిఎల్ మల్లీశ్వరి, సూర్య వాణిలు అందించారు. కేవల్ నరసింహారావు, కే కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### పుంగనూరు దూడను ఆసక్తిగా తిలకించిన


## మండపేట ఆపిల్ ప్లే స్కూల్ విద్యార్థులు

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల పరిధిలో గుమ్మిలేరులో ప్రముఖ పశు పోషకుడు రెడ్డి సత్తిబాబు మకాంలోని 12 అంగుళాల పుంగనూరు దూడను మండపేట ఆపిల్ ప్లే స్కూల్ విద్యార్థులు శనివారం ఆసక్తిగా తిలకించారు. చిన్నారులకు గుణాత్మక విద్య అందించడంలో భాగంగా ఆపిల్ ప్లే స్కూల్ నిర్వాహకులు తమ పాఠశాలలోని విద్యార్థులను రెడ్డి సత్తిబాబు మకాం దగ్గరకు తీసుకుని వచ్చి అక్కడ ఆయన పోషణ లో ఉన్న వివిధ రకాల దేశవాళి పశువులతో పాటుగా ఈ మధ్యనే జన్మించిన అరుదైన 12 అంగుళాల పుంగనూరు దూడను విద్యార్థులకు చూపించారు. లేడి పిల్లలా చెంగుచెంగున దూకుతూ సందడి చేస్తున్న పుంగనూరు దూడతో ఫోటోలు దిగి చిన్నారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## రావులపాలెంలో ప్రగతి నర్సింగ్ హెూమ్‌లో

## ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రావుల పాలెంలోని ప్రగతి నర్సింగ్ హెూమ్‌లో ఎన్టీఆర్ వైద్య సేవలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గారు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెవి.సత్యనారాయణరెడ్డీ, గుత్తుల పట్టాభి రామయ్య, చిలువూరి సతీష్ రాజు, పడాల కొండారెడ్డి, విక్టరీ వెంకటరెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు మరియు కొత్తపేట మాజీ ఎం.ఎల్.ఏ.చిర్ల జగ్గిరెడ్డి ,కర్రి సత్తి రెడ్డి, కర్రి నాగిరెడ్డి, కర్రి వీరెడ్డి, కర్రి అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గో, వృషభ కళ్యాణం



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో పెదపళ్ళలో శనివారం గో వృషభ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వృషభం తరపున పెదపళ్లకు చెందిన ఉండమట్ల రాంబాబు, వెంకట పద్మావతి దంపతులు, గోవు తరఫున రామచంద్రపురం మండలం మెల్లూరుకు చెందిన మాగాపు శ్రీనివాస్, అగ్నిజ్యోతి దంపతులు తల్లితండ్రులుగా (కళ్యాణ కర్తలుగా) వ్యవహరించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య శాస్త్రోక్తంగా రుత్వికులు కళ్యాణాన్ని జరిపించారు. ఆవుకు, ఎద్దుకు మంగళ స్నానాలు చేయించి, పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలుగా అలంకరించి, బాసికాలు కట్టి ఉదయం 8.03 నిమిషాలకు సుముహూర్తంలో జీలకర్ర, బెల్లం పెట్టించారు. తదుపరి తాళి కట్టడం, తలంబ్రాలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృషభానికి శంఖు, చక్రం అచ్చు వేసి వదిలారు. గో, వృషభ కళ్యాణం సందర్భంగా ఉండమట్ల రాంబాబు దంపతులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెదపళ్ళ, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రైతులు, భక్తులు వచ్చి గో, వృషభ కళ్యాణాన్ని తిలకించి, అన్నప్రసాదాలు స్వీకరించారు.

## ఫోన్ ప్రభావం పాలిచ్చే తల్లి పై కత్తితో దాడి



**శ్రీ సత్యసాయి జిల్లా విశ్వం వాయిస్ న్యూస్ :** కదిరి టౌన్ లో తల్లిపై కొడుకు కత్తితో దాడి ఫ్రీ ఫైర్ గేమ్ ఆడుతున్న సమయంలో ఫోన్లో డేటా అయిపోయిందని తల్లిని మొబైల్ అడిగినందుకు తల్లి ఫోన్ ఇవ్వలేదని తల్లి నిద్రిస్తున్న సమయంలో కొడుకు తల్లి మీద ఉన్న కోపంలో కత్తితో గొంతు పై దాడి చేయడం జరిగింది.పిల్లలకు మనము ఫోన్ ఇచ్చి చెడగొడుతున్నాం. బయటికి వెళ్లి ఆడుకోవాల్సిన వయసులో ఇంట్లో కూర్చుని ఫోను నొక్కుకుంటా ఫ్రీ ఫైర్ పబ్జి లాంటి గేమ్స్ ఆడుతూ వాళ్ళ మానసిక పరిస్థితి చాలా దెబ్బతింటుంది. అలాంటి సమయంలో మనం ఏది అడిగినా వాళ్ళు చాలా కోపంగా తీసుకుంటారు. అందుకే పిల్లలకు ఫోన్ నుండి చాలా దూరంగా పెట్టాలి.

## పోలేకుర్రు నీటి సంఘం ప్రెసిడెంట్‌గా అల్లూరి వెంకట రామకృష్ణంరాజు

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని పోలేకుర్రు ఇరిగేషన్ కు సంబంధించిన పంట పొలాలకు నీరు అందించే నీటి సంఘం ఎన్నికలు శనివారం పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పంచాయతీ నీటి సంఘం ఎన్నికలలో రైతు అల్లూరి వెంకట రామకృష్ణంరాజును పంచాయతీ పరిధిలోని రైతులు నీటి సంఘం ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. రైతులకు అన్ని విధాల అందుబాటులో ఉండి వంట కాలువల పరిరక్షణ మరియు రైతులకు సక్రమంగా పంట పొలాలకు సకాలంలో నీరు అందించేందుకు కృషి చేస్తానని రామకృష్ణంరాజు అన్నారు. ప్రెసిడెంట్ తో పాటు మరి కొందరు రైతులను కార్యవర్గంలో మెంబర్లుగా ఎన్నుకున్నారు. ఈ పంచాయతీ నీటి సంఘం ఎన్నికలలో కూటమి నాయకులు జక్కల ప్రసాద్ బాబు, వడ్లమూడి సతీష్ , స్థానిక రైతులు అధికారులు పాల్గొన్నారు.





### శ్రీ విజయ దుర్గ మాత ఆలయంలో
# అంగరంగ వైభవంగా జలాధివాసం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కేంద్రంలోని శ్రీ విజయ దుర్గామాత ఆలయ ధ్వజస్తంభ స్థాపన సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాల్లో స్థిర వారం రోజున జలాధి వాసం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా దుర్గా మూల మంత్ర, వాస్తు యోగిని క్షేత్రపాలక నవగ్రహ సర్వతో భద్ర మండల దేవత మూల మంత్ర హెూమం వేద పండితుల ద్వారా జరిగినది. గ్రామంలోని మహిళలందరూ తమ గృహాల నుండి కలశ బిందె తో నీరు, పాలు పసుపు,కుంకుమ, బియ్యం పూజా సామాగ్రి తీసుకొని వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### ఇయ్యాణ్ణి శ్రీనివాసమ్మ శత జయంతి వేడుకలలో
# ముఖ్య అతిథిగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక సత్కళావాహిని 55వ వార్షికోత్సవ సంస్థ వ్యవస్థాపకురాలు ఇయ్యాణ్ణి శ్రీనివాసమ్మ శత జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం చిన్నారులకు ఆయన చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమాచార్యులు బృందం చే సంగీత విభావరిన్ని వీక్షించి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాము లో పాల్గొన్నారు. ఈ యొక్క ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాకినాడ సిటీ టిడిపి పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరూ,కలగ శివరాణీ, నరసరాజు, నమశ్శివాయ, సత్కళావాహిని సభ్యులు భక్తులు పాల్గొన్నారు.





### 124 వారం
# సాయిప్రియ సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ ట్రేడర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 124 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యా హ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11 గంటల నుంచి 2 గంటల మధ్య మొత్తం 750 మందికి అన్నదానం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ప్రధాన కార్యాలయం శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపును నిచ్చింది.

### 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ
# అటల్ వయో అభ్యుదయ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మన పెద్దలే... మన గౌరవం...**




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** వయో వృద్ధులు గౌరవ ప్రధమైన జీవితం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ వయో అభ్యుదయ్ యోజన పథకాన్ని 60 సంవత్సరాలు పైబడిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు రేడియో అల 90.8 ఎఫ్.ఎం స్టేషన్ డైరెక్టర్ సత్య మలిరెడ్డి. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ సహకారంతో రేడియో అల 90.8 ఎఫ్.ఎం, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అటల్ వయో అభ్యుదయ యెజన పథకంపై శనివారం కాకినాడలో అవగాహనా కార్యక్రమం జరిగింది. రిజర్వ్ పోలీస్ లైన్‌లోని పోలీస్ రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేసన్ హాల్ లో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఆవుల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన అవగాహనా కార్యక్రమంలో రేడియో అల స్టేషన్ డైరెక్టర్ సత్య మాట్లాడుతూ భారతదేశంలో వయో వృద్ధులకు సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమం కింద వృద్ధులు సమాజానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తు చేస్తూ వారి శ్రేయస్సుకు అటల్ వయో అభ్యుదయ యోజన పథకం కింద అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందని వివరించారు. అభ్యుదయ యోజన పథకం పట్ల అవగాహన కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలతో కలిసి పనిచెయ్యడానికి రేడియో అల ను మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ విభాగం ఎంపిక చెయ్యడం జరిగిందని ఈ సందర్భంగా సత్య చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.నారాయణ రావు, సహాయ కార్యదర్శి వి.పాపారావు, కోశాధికారి ఎం.రాంగోపాల్, సామాజిక కార్యకర్త అల్లూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీని బలోపేతం చేయండి

**డివిజన్ నాయకులు గుజ్జా మోహన్‌రావు**




**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని సి పి ఐ డివిజన్ నాయకులు గుజ్జా మోహన్ రావు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. చింతూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కరణం చిన్నరామయ్య అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశంను శనివారం నిర్వహించారు. చింతూరు మండలం లోని కొత్తపల్లి పంచాయతీ లోని నెలకోట, వేములరాయి, సుకుమామిడి, గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా చేపట్టాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి యస్ కే రంజాన్ మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికలలో సిపిఐ పార్టీని బలోపేతం చేసి అభ్యర్థులను గెలిపించ డానికి ప్రతి కార్యకర్త సైనికుల వలె పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల కన్వినర్ తుర్రం మురళి,కొత్తపల్లి గ్రామ శాఖ నాయకులు రంగయ్య, కరణం బొజ్జి, కుమార్,మాజీ సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై
# విద్యార్థులకు అవగాహన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోను మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం కోసం కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు, కాకినాడ డీ ఎస్ పి రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో కాకినాడ ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్లు యన్. రమేష్, ట్రాఫిక్ యస్.ఐ పి. కిశోర్ కుమార్ తో, కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ వద్ద ఉన్న గవర్నమెంట్ జూనియర్ వొకేషనల్ కాలేజీ నందు విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ రెగ్యులేషన్ పైన, హెల్మెట్ వాడకం పైన మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు . ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, (ఆన్ లైన్ మోసాలు, పేక్ లోన్ మోసాలు, ఆన్లైన్ లో జాబ్స్ /వర్క్స్, డిజిటల్ అరెస్ట్) మరియు 1930, 112,100,1972 కాల్"యొక్క ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబసభ్యులకు మరియు తల్లి తండ్రులకు తెలియజేయాలనీ, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి, ట్రాఫిక్ సిగ్నల్ వలన ఉపయోగములు వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, అవగాహనను విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ అవగాహనా కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం




**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు ముల్లి.శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విచ్చేసి విధ్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బొగ్గు ద్వారా, నీటి ద్వార విద్యుత్ ఉత్పత్తి పైనే ఆధారపడకుండా సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పెంచడంతో పాటు ఇంధన వాడకంలో పొదుపును పాటించాలి అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ముల్లి. శేఖర్ మాట్లాడుతూ జాతీయ ఇంధన పరిరక్షణ లో ప్రపంచ దేశాల లో చైనా మొదటి స్థానంలో ఉంది. మన దేశం లో జనాభా పెరుగుదలతో పాటు ఇంధన వనరులు పెరుగుదల రేటు పెరగదు కనుక ఇంధన వనరుల పరిరక్షణ అందరి బాధ్యత అని విద్యుత్ ఉత్పత్తిని బట్టి పొదుపుగా ఉపయోగించకోవాలని తెలిపారు. రసాయన శాస్త్రం అధ్యాప కురాలు కె.శకుంతల మాట్లాడుతూ భావితరాల కోసం ఇంధన వనరులను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అన్నారు. కంప్యూటర్ అధ్యాపకుడు యన్. రమేష్ మాట్లాడుతూ సహజవనరుల పరిరక్షణకు అందరు కృషి చేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు ఆర్.సి హెస్.నాగేశ్వరావు, డాక్టర్ వై. పద్మ, జి.హరతి, కె.శ్రీలక్ష్మి, కె.శ్రీదేవి జి. సాయికుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు

# యానం ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి సేవలు ప్రారంభం

**డాక్టర్ టి.రవిశంకర్ వెల్లడి**

**యానం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర పాలిక ప్రాంతమైన యానం ప్రభుత్వ సామాన్య ఆశుపత్రిలో ప్రజల సౌకర్యార్థం ఈనెల 16వ తేదీ నుండి ఓ పి సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ టి రవిశంకర్ అన్నారు. సోమవారం నుండి శుక్రవారం వరకు సాయంత్రం ఐదు గంటల నుండి 7:30 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలందరూ గమనించి వినియోగించుకోవాలని కోరారు.

### శంఖవరం మండల
# నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

- 4 ఊర్లలోని 5 సంఘాలకూ ఎన్నికలు పూర్తి
- ఎన్నికల్లో పాల్గొన్న 2,700 రైతు ఓటర్లు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకి నాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖ వరం మండలంలోని సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు శనివారం సజావుగా ప్రశాంతంగా జరిగాయి. ఒక్కో ప్రాదేశిక నియోజకవర్గం నుంచి మిగతా రైతుల ప్రతినిధిగా ఒక్కో సభ్యుడు చొప్పున ఈవిధంగా చెరువుకు ఆరుగురు చొప్పున మొత్తం ఐదు చెరువులకూ కలిపి 30 మంది రైతు ప్రతినిధులు ఎన్నిక అయ్యారు. వీరిలో శంఖవరం పెదబాపన్నదొర చెరువు సాగు నీటి వినియోగదారుల సంఘం సభ్యులుగా బైరా రాంబాబు, పిల్లా గంగాధర్, కనిగిరి వీర వెంకట సన్యాసి, దాసరి నాగసత్య నారాయణ, కర్రి సత్యనారాయణ, కుక్కా బాబూరావు ఎన్నిక అయ్యారు. వీరిలో అధ్యక్షుడుగా దాసరి నాగసత్య నారాయణ, ఉపాధ్యక్షుడుగా పిల్లా గంగాధర్ ఎన్నిక అయ్యారు. కొంతంగి కన్నమ్మ చెరువుకు బద్ది లోవరాజు, కడారి వెంకటరావు, బర్ల వీర వెంకట సత్యనారాయణ, నరాల నూకరాజు, తోట వెంకటరావు, సర్నం నూకరాజు సభ్యులుగా ఎన్నిక అయ్యారు. వీరిలో అధ్యక్షుడుగా బద్ది లోవరాజు, ఉపాధ్యక్షుడుగా సర్నం నూకరాజు ఎన్నిక అయ్యారు. ఇదే కొంతంగిలోని బాలరాజు చెరువు సాగు నీటి వినియోగదారుల సంఘం సభ్యులుగా గొల్లవిల్లి గోవింద్, తేటకాయల అనంతలక్ష్మి, తేటకాయల వరలక్ష్మి, గెట్టం శిరీష, దూడల వెంకటరావు, వట్టికోళ్ల కృష్ణ ఎన్నిక అయ్యారు. వీరి నుంచి అధ్యక్షుడుగా వట్టికోళ్ల కృష్ణ, ఉపాధ్యక్షుడుగా తేటకాయల అనంతలక్ష్మిఎన్నిక అయ్యారు. కత్తిపూడి వెంకన్నదొర చెరువు సాగు నీటి వినియోగదారుల సంఘం సభ్యులుగా దూది జలగన్నిక, గౌతు వెంకటసత్యనారాయణ, పీతల పెంటయ్య, మరుకుర్తి వెంకటరమణ, ఉప్పిలి దుర్గ, దేశలంక వెంకటలక్ష్మి ఎన్నిక అయ్యారు. వీరిలో అధ్యక్షురాలుగా దేశలంక వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా ఉప్పిలి దుర్గ ఎన్నిక అయ్యారు. అన్నవరం రిజర్వాయర్ చెరువు సాగు నీటి వినియోగదారుల సంఘం సభ్యులుగా కసిరెడ్డి సూరిబాబు, గేదెల శ్రీకృష్ణ, రెడ్డి రమణ, గండి ఉమా రామలక్ష్మి, మున్నూరు లక్ష్మి, సిరపరపు లక్ష్మి ఎన్నిక అయ్యారు. వీరిలో అధ్యక్షుడుగా రెడ్డి రమణ, ఉపాధ్యక్షురాలుగా సిరపరపు లక్ష్మి ఎన్నిక అయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో శంఖవరం ఎంపీడీఓ ఎస్.ఎస్. శర్మ, వీఆర్వోలు తాటిపాక అచ్యుతం, కె.వీరలక్ష్మి, వేల్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై వ్యాన్ బోల్తా వ్యక్తి మృతి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు మండలం వీరపురం గ్రామం వద్ద జాతీయ రహదారిపై వ్యాన్ అదుపుతప్పి శనివారం తెల్లవారుజామున బోల్తా కొట్టడంతో డ్రైవర్ మృతి చెందాడు. పండ్ల లోడుతో వెళ్తున్న ఐచర్ వ్యాన్ AP 39 UG 5337 నెంబర్ గల వాహనం రాజమండ్రి నుండి కుంట వెళ్తున్న క్రమంలో సుమారు తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో కుంట రోడ్డు లోని, వీరాపురం దగ్గర అదుపుతప్పి ,రోడ్డు పక్కన పల్టీ కొట్టడంతో ఐచర్ వ్యాన్ లో ఉన్న కామశెట్టి చంద్రరావు ( 75 ) కుగాయాలు అయ్యాయి. చికిత్స కోసం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు రాజమండ్రి జిల్లా శ్రీ రామ పురం గ్రామం, రాజానగరం మండలం చెందిన వాడు. వాహనంలో గల డ్రైవర్ కి మరియు మృతుని భార్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

# కరపలో నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం


**- అధ్యక్షులుగా మెర్ల వీర వెంకట ప్రభాకర్ చౌదరి - ఉపాధ్యక్షులుగా దుబా సత్తిరాజు**



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలంలోని జరిగిన 9 నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవంగా అయినట్లు ఇరిగేషన్ ఏఈ భవాని తెలియజేశారు. శనివారం నిర్వహించిన నీటి సంఘాలు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. కరప- అధ్యక్షులుగా, మెర్ల వీర వెంకట ప్రభాకర్ చౌదరి, ఉపాధ్యక్షులుగా దుబా సత్తిరాజు. పెనుగుదురు-తుమ్మలపల్లి గోవింద రాజు-యమల వీరేంద్ర కుమార్ .వేములవాడ- పుణ్యమంతుల గంగ సత్యనారాయణ-టేకుమూడి తారక .వేలంగి -చుండ్రు వీర వెంకట సుబ్బారావు-ఆచంట గణపతిరావు. యండమూరు- కాకర పూడి వెంకట సుబ్బరాజు- ఆకుల సూర్యనారాయణ. సిరిపురం-మేనవల్లి సత్యనారాయణమూర్తి - మాధవరపు వెంకటేశ్వరరావు. పెద్దాపురప్పాడు-బిరుద శ్రీనివాస రావు-పాలిక శ్రీనివాసరావు. అరట్లకట్ట-సింగం సుబ్బారావు-కురుకూరి గోపాలకృష్ణ. గొర్రుపూడి- జోకా అప్పలరాజు- కొత్త గళ్ళ నాగమణి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు

# గోకవరం బిల్లులతో అవినీతి రేంజర్ని కాపాడే ప్రయత్నం మానాలి

**- భారతీయ జనతా పార్టీ (బిజెపి)**



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతరామరాజు జిల్లా, కూనవరం మండలం లో అక్రమంగా కలప తరలుస్తు పట్టుబడ్డ ఫారెస్ట్ రేంజర్ మోహిని విజయలక్ష్మి అక్రమ కలప (పుష్ప-3) ని కాపాడేందుకు పక్క జిల్లా అయినా తూర్పుగోదావరి జిల్లా ఆయన గోకవరం నుంచి చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి తప్పుడు బిల్లులు తెచ్చి అవినీతి అధికారిని కాపాడేందుకు అటవీ శాఖలో ఉన్నత స్థాయి అధికారులు పనిచేస్తున్నారని అటువంటి ప్రయత్నాలు మానుకోవాలి అని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉయిక రత్తయ్య ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే అధికారి అదే లారీ లో 40 టేకు దిమ్మలు కూనవరం నుంచి తిరువ ూరుకు తన ఫారెస్ట్ సిబ్బందితో తరలించారని ఈ విషయంపై కూడా విచారణ చెయ్యాలని కోరుతున్నామన్నారు. అటవీ శాఖలోని డిఎఫ్ఓ, సబ్ డి ఎఫ్ ఓ రెండు రోజులు ఎటువంటి పర్మిషన్ లేని లారీ మూడు రోజుల తర్వాత దొంగ పర్మిషన్లు తీసుకోవడంపై ఎలా అనుమతించుతారని రత్తయ్య ప్రశ్నించారు. ఇప్పటివరకు లారీ మూడు రోజులు అయినా అధికారులు స్పష్టమైన ప్రకటన పత్రికాకు ప్రజలకు ఇవ్వకపోవడం దురదృష్టకర మన్నారు. అధికారి వైఖరి మారకపోతే చింతూరు సబ్ డిఎఫ్ఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

### ఈ నెల 16 నుంచి
# ఎస్సీ వర్గీకరణ కమిషన్ పర్యటన

**- ఈ నెల 16న శ్రీకాకుళంలో పర్యటన - ఈ నెల 19న కాకినాడ జిల్లాలో పర్యటన**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో ఎస్సీ వర్గీకరణపై విశ్రాంత ఐఏఎస్ అధికారిగా రాజీవ్ రంజన్ మిశ్ర నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ ఈ నెల 16 నుంచి 19 వరకు నాలుగు జిల్లాల్లో పర్యటించనుంది. 16న శ్రీకాకుళం,17న విజయనగరం, 18న విశాఖ, 19న కాకినాడ జిల్లాల్లో పర్యటించనుంది. అందులో భాగంగా షెడ్యూల్డ్ కులాల్లోని ఉపకులాల వర్గీకరణకు సంబంధించిన అంశంపై మెమోరాండం/విజ్ఞప్తులను నేరుగా స్వీకరించనున్నారు.



## అల్లు అర్జున్ అరెస్టు సమంజసం కాదు-ఎంపీ పురందేశ్వరి

### - సంధ్య థియేటర్ ఘటనలో తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** హీరో అల్లుఅర్జున్ ని అరెస్టు చేయడం సమంజసం కాదని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. అరెస్టును ఆమె ఖండించారు. హైదరాబాద్ సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ ఎలా బాధ్యుడు అవుతాడని ఆమె ప్రశ్నించారు.

ఒక స్టార్ హీరో వస్తున్నప్పుడు అక్కడ తొక్కిసలాట లాంటి సంఘటనలు జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆమె స్పష్టం చేసారు.తగిన విధంగా పోలీసులను నియమించి,శాంతి భద్రతలను ప్రభుత్వమే చూసుకోవాలని,అయితే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.



## దాల్వా సాగుకు సిద్ధం


**చాగల్లు, విశ్వం వాయిస్ న్యూస్:** చాగల్లు మండలంలో 7500 ఎకరాల్లోవరి దాళ్వలో సాగు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కే గోపాలకృష్ణ తెలిపారు. నారు మళ్లు పూర్తి అయినవి, ఎం పి యు 1121, పి.ఆర్ 126 వరి రకాల్ని సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నారుమళ్లు లో తెగుళ్ల నివారణకు క్యాబేందాజిమ్ లీటర్ల నీటి కి 2 గ్రామ్ మందుని, పురుగు మందు అయిన క్లోరోపైరిఫోస్ లీటరు నీటికి 2 ఎం ఎల్ నీ పిచకరి చేస్కోవాలి రైతులకు సూచించారు.



### క్వారీ గోతుల్లో నీరుతోడేందుకు

## వెంటనే పంపింగ్ స్టేషన్ నిర్మించండి

**- రూ.61.50లక్షలు సరిపోదు రూ.కోటి మంజూరు చేయండి : బర్రే కొండబాబు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం స్థానిక క్వారీ గోతుల్లో ప్రమాదకరంగా మారిన క్వారీ గోతుల్లో 120 అడుగుల లోతున నిలిచిన నీటిని తోడించేందుకు వెంటనే పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు డిమాండ్ చేశారు.సింహాచలనగర్ క్వారీ గోతుల ప్రాంతాన్ని శనివారం కొండబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్వారీ గోతుల్లో పడి ఎంతోమంది మృతి చెందారని ఇటీవల ఒకవ్యక్తి కూడా మరణించారని తెలిపారు.ఈ క్వారీ గోతులు పూడ్చాలని తాను 2011 నుంచి పిల్ వేసిన న్యాయపోరాటం చేస్తున్న సంగతి గుర్తు చేశారు.

గతంలో కమిషనర్ తో జరిగిన సమావేశంలో క్వారీ యజమానులు గోతులు పూడ్చేందుకు,నీరు తోడించేందుకు అంగీకరించారని , తర్వాత పట్టించుకోలేదని విమర్శించారు.ఇప్పుడు పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి రూ.61.50 లక్షలు మంజూరు అయినట్లు చెబుతున్నారు.కాని దీనికి రూ.కోటి ఖర్చవుతుందన్నారు. 45 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన పంపింగ్ స్టేషన్ కు రూ.80 లక్షలు ఖర్చయిందని తెలిపారు. సరే ముందు పని మొదలు పెట్టండి. ఎంత ఖర్చయినా క్వారీ యజమానులు, కార్పొరేషన్ భరించాలని కొండబాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దడాల ప్రకాష్,గాడి గంగరాజు, గోపి సుబ్రహ్మణ్యం, వెదురాడ మహేష్, మారు జగదీష్, అలీ షా,బత్తి ఏడుకొండలు, నక్కా కృష్ణమ్మ, తూరుమిల్లి అప్పారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఈస్ట్ గోదావరి ప్రీమియం లీగ్ పోటీలలో

## విజేతగా బజాజ్ గ్లాడియేటర్స్ టీమ్

**- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈస్ట్ గోదావరి ప్రీమియర్ లీగ్ పోటీలలో బజాజ్ గ్లాడియేటర్స్ టీం విజయం సాధించింది. శనివారం రాజమ హేంద్ర వరం ఎస్పీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న క్రికెట్ మైదానంలో జై కిషన్ , బాలాజీ, ఆధ్వర్యంలో ఈస్ట్ గోదావరి ప్రీమియం లీగ్ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, డాక్టర్ గోరంట్ల రఘు కిరణ్ హాజరై పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ 16 రోజులుగా 15 జట్లతో ఈస్ట్ గోదావరి ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించిన జై కిషన్, బాలాజీ లను అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న జై కిషన్ బాలాజీలు అభినందనీయులని అన్నారు.

స్థానిక ప్రజా ప్రతినిధులు క్రికెట్ గ్రౌండ్ ను మరింత మెరుగుపరచడానికి సి ఎస్ ఆర్ నిధులు రప్పించి గ్రౌండ్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. డాక్టర్ రఘు కిరణ్ మాట్లా డుతూ గతంలో క్రికెట్ కు ప్రోత్సాహం ఉండేది కాదని, అయితే ప్రస్తుతం రాజ మండ్రిలో ఇంత మంచి క్రికెట్ గ్రౌండ్ ఉండడం అభినందనీయమని అన్నారు. పేద క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు తమ సేవ సంస్థ ద్వారా కృషి చేస్తామని అన్నారు. అడిషనల్ ఎస్పీ చెంచు రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ ఆట ఇంగ్లాండు దేశంలో పుట్టినప్పటికీ ప్రపంచ దేశాలలో భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది ఆదరణ ఉందని అన్నారు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో దేవుడిగా ఆరాధించే సచిన్ టెండూల్కర్ మన భారతీయ ఆటగాడు కావడం మన అదృష్టం అని అన్నారు. గెలుపు అందరికీ సాధ్యం కాదని, ఓటమి చెందిన వారు క్రీడా స్ఫూర్తితో మరోసారి విజయం సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ టోర్నమెంట్లో రంజీ ట్రోఫీ ఆటగాడు స్టీఫెన్ ను మెమెంటో తో సత్కరించారు.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా మణికంఠ, బెస్ట్ బ్యాట్స్మెన్ గా సంతోష్ ,బెస్ట్ బౌలర్ గా నసీరుద్దీన్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా సాయి ఎంపికయ్యారు. ఈ కార్యక్ర మంలో జై కిషన్, బాలాజీ, సాయి, ఇరు జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మంత్రి దుర్గేష్

**- టాస్ వేసి టీమ్ లను అభినందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి, అనుశ్రీ సత్యనారాయణ**








**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్రిస్మస్ పండుగను పురస్కరించు కొని రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాల మైదానంలో క్రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ 2024 ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. రాజమహేంద్ర వరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), జన సేన నగర ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ టాస్ వేసి తొలి ఇరు జట్లను అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశార. మంత్రి దుర్గేష్ బ్యాటింగ్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. జనసేన అర్బన్ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 1నుండి 31వ తారీకు వరకు ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుగుతాయని, అందులో భాగంగా పోసుపో అఖిల్, ఆముదాల పవన్, వెంట్రపాటి చిన్న, షేక్ బాషా, మందపల్లి అవినాష్ మిత్రబృందం ఈ విధంగా టోర్నమెంట్ను నిర్వహించడం అభినంద నీయమన్నారు.15 రోజులపాటు రసవత్తరంగా యువతకు ఉత్సాహాన్ని కలిగించే విధంగా ఈ పోటీలు నిర్వహిం చడం ఆనందదాయమన్నారు. ఏసుక్రీస్తు మానవుల పాపం కొరకే ఈ లోకంలో జన్మించారని, ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని టోర్నమెంట్ ఏర్పాటు చేయడం,ఆ టోర్నమెంటు తమ చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు చాపల చిన్నరాజు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో 42 టీములు పాల్గొంటు న్నాయని, 15 రోజులపాటు ఇక్కడ మ్యా చ్‌లు జరుగు తాయని, ప్రతిరోజు నాలుగు మ్యాచ్‌లు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ సిర్రా చంద్రశేఖర్, రెవ. ప్రార్థన కుమార్,చర్చిపేట పండు,దాస్యం ప్రసాద్,జనసేన సూర్య, వజ్రనాథ్, వైవిడి ప్రసాద్, అల్లాటి రాజు, కందికొండ ఆనంత్,దేవి, న్యాయ వాది యార్లగడ్డ రాజ కిషోర్, మాడుగుల షణ్ముఖ్, చాపల విక్రమ్,డి పవన్ కుమార్,పి అనిల్, ఏ సుధీర్, పి. సురేష్, సిహెచ్ సురేష్, చర్చిపేట పండు పాల్గొన్నారు.

### 15న దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ

## విజయవంతం చేయండి

**దొమ్మేటి విగ్రహాలు ప్రతి గ్రామలలో పెట్టాలి: శెట్టిబలిజ సంఘ నేత పాలిక శ్రీను**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శెట్టిబలిజ కులానికి దేశంలో గుర్తింపు,గౌరవం తీసుకొచ్చిన మహానుభావుడు దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహాన్ని ఈనెల 15 ఆదివారం ఆవిష్కరించడం అభినందనీయమని శెట్టిబలిజ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను చెప్పారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కోనసీమలో పుట్టిన వెంకటరెడ్డి బర్మా దేశంలో మేయర్, ఎమ్మెల్సీ వంటి పదవులు నిర్వహించి గణనీయమైన గుర్తింపు తెచ్చుకున్నారని తెలపారు. తాను పుట్టిన ఊరికి, ప్రాంతానికి, దేశానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో 1920లోనే కల్లుగీత కార్మి కులను ఏకం చేసి శెట్టిబలిజగా నామ కరణం చేసారని, శెట్టిబలిజ అనే కులాన్ని దేశానికి పరిచయం చేసారని ఆయన తెలిపారు. ఈరోజు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు లభించిందంటే అందుకు దొమ్మేటి వెంకట రెడ్డి కారణమని పాలిక శ్రీను తెలిపారు. అటువంటి మహానుభావుడు విగ్రహాన్ని ఇక్కడే కాకుండా ప్రతి గ్రామంలో పెట్టాల్సిన ఆసవసరం ఉందన్నారు. ఈమహానుభావుడి గురించి అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. శెట్టిబలిజ కార్పొ రేషన్ చైర్మన్ గా ఎన్నికైన కుడుపూడి సత్తిబాబు, ఇతర డైరెక్టర్లలకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

### సాక్షి రిపోర్టర్‌పై

## దాడి చేసిన వారిని శిక్షించాలి

- హత్యయత్నం కింద కేసు నమోదు చేయాలి
- దాడిని నిరసిస్తూ నల్లబ్యాడ్జిలతో నిరసన
- ఎస్పీకి వినతిపత్రం






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నిజాలు నిర్భయంగా ప్రజలకు చేరవేస్తున్న మీడియా జర్నలిస్టులపై విచక్షణా రహితంగా దాడులకు పాల్పడుతున్నారని,అటువంటి వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి తమకు రక్షణ కల్పించాలని ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు అధ్యక్షులు ఎమ్.శ్రీరామమూర్తి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్థసారధి డిమాండ్ చేసారు. వైఎస్సార్ కడప జిల్లా వేముల వద్ద సాగునీటి సంఘం ఎన్నికలను కవర్ చేయడానికి వెళ్ళిన సాక్షి మీడియా ప్రతినిధులపై అక్కడ రాజకీయ నాయకులు, కార్యకర్తలు దాడి చేసిన సంఘటనపై జర్నలిస్ట్ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందించారు. దీనిలో భాగంగా రాజమహేంద్రవరంలోని ఏపీ డబుల్యూజే, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్త చేసారు. జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలని నినాదాలు చేసారు. అనంతరం జిల్లా పోలీసు కార్యలయంకు వెళ్లి అక్కడ అడిషనల్ ఎస్పీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్.శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఇటీవల కాలంలో మీడియా దాడులు ఎక్కువై పోయాయని, వాటిని ఆపేదిశగా ప్రభుత్వం, పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. కడపలో సాక్షి రిపోర్టర్‌ను దాడిచేసి గాయపర్చడం బాధాకరమన్నారు.కుడుపూడి పాంర్థసారధి మాట్లాడుతూ విధుల నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడాన్ని నిరసించారు. ఇది మీడియా స్వేచ్ఛ, భావ ప్రకటనపై జరిగిన దాడి అన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులపై హత్యాయత్నం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. కార్యక్రమ సాక్షి ప్రతినిధులు ఫయాజ్, హారీష్, ఎన్.టీ.వీ శ్రీనివాసు,వాసు, శేఖర్‌రెడ్డి, విశ్వనాద్, పీ.ఎస్. గంగాధర్, దానవాయిబాబు, ఎమ్.రవితేజ, గోపాలకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, కేవీవీ. సత్య నారాయణ, జితేంద్ర, మురళీ, ఏపీయూడబ్ల్యూజే చిన్న పత్రిక సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జమ్మ రమేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

### 15న ఇంద్రధనుస్సు పేరిట

## సినీ సంగీత విభావరి

**సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆకర్షణగా ఆహా ఐడియల్ సీజన్ త్రీ విన్నర్,రన్నర్ సింగర్స్**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ 7 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15వ తేదీ సాయంత్రం శ్రీవెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో ఇంద్రధనుస్సు -7 పేరిట సినీ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు ఆదిమూలం సాయిబాబా, కార్యదర్శి ఎం.వి. అయ్యన్న తెలిపారు.ఈ సంగీత విభావరిలో ప్రత్యేక ఆకర్షణగా ఆహా ఐడియల్ త్రీ సీజన్ విన్నర్ షేక్ నజీరుద్దీన్,రన్నర్ శ్రీకీర్తి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే ప్రారంభ సభలో విశిష్ట అతిథులుగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ హాజరవుతారని వివరించారు.తమ సొసైటీ సింగర్స్ కూడా సంగీత విభావరిలో సినీ గీతాలు ఆలపిస్తారని ఆదిమూలం సాయిబాబా తెలిపారు.అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. గత ఏడు సంవత్సరాలుగా తమ సింగర్స్ ఫ్రెండ్స్ సొసైటీ ద్వారా పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాయిబాబా వెల్లడించారు.

### కోరుకొండ మండలంలో

## అసాధారణ సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

**- విజేతలకు కూటమినేతలు అభినందనలు**





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలంలో 25 సాగునీటి సంఘాల చెరువుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. శనివారం ఉదయం 9 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్దకు రైతులు, కూటమి నాయకులు చేరుకొని సామరస్య వాతావరణంలో ఎన్నికలను ఏకగ్రీవం చేసుకున్నారు. వైఎస్ఆర్సిపి సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన విషయం విధితమే. కాపవరం రాజుచెరువు అధ్యక్షులుగా నడిపల్లి ఫణికర్, ఉపాధ్యక్షులుగా వల్లేపల్లి దుర్గారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దోసకాయలపల్లి జగ్గప్ప చెరువు అధ్యక్షులుగా సూదిన సుష్మ, ఉపాధ్యక్షులుగా ఎర్రంశెట్టి వీర వెంకట్రావు, పెద్ద ఊరచెరువు అధ్యక్షులుగా మార్ని సురేష్, ఉపాధ్యక్షులుగా కాండ్రేగుల జవహర్లాల్ నెహ్రూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీరంగపట్నం తమ్ముడు చెరువు అధ్యక్షులుగా పూసల సీతారాముడు( జన సేన), ఉపాధ్యక్షులుగా మల్ల వెంకటరమణ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. జంబుపట్నం బలరామయ్య చెరువు అధ్యక్షులుగా చొంగ వీరవెంకట కుమారి( జనసేన) ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోరుకొండ కృష్ణమా చార్యులు చెరువు అధ్యక్షులుగా కాటూరి రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా కోడినాగుల ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నరసాపురం రామ స్వామి చెరువు అధ్యక్షులుగా చొంగ మంగాదేవి( జనసేన), ఉపాధ్యక్షులుగా పద్మనాభుని సత్య వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నరసాపురం పుష్కర కాలువ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా పెదపాటి మారీశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన తెదేపా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు టీసీలను రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాజమ హేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తదితరులు పూలమాలలు వేసి సాల్వతో ఘనంగా సత్కరిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి శ్రీనివాస్, ఎన్నికల అధికారులు ప్రతాప్, సామ్యూల్ సతీష్, ముంద్రు గాంధీ, కోర్టు నరేంద్ర, తనకాల నాగేశ్వరరావు, మారిశెట్టి తేజో నాయుడు, పుల్లెపు వీరన్న కాపు, ఎం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్ర కేసరి యువజన సమితి

## అధ్యక్షులుగా భాస్కరరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యాసంస్థలతో వారసత్వ సంపద పరిరక్షణ ఆశయాలతో 64 ఏళ్లగా కొనసాగుతున్న ఆంధ్ర కేసరి యువజన సమితికి అధ్యక్షులుగా ప్రముఖ ఆడిటర్ నగర ప్రముఖులు వి భాస్కరరావు అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టారు.శనివారం నాడు ఆంధ్ర కేసరి జూనియర్ కళాశాల రోటరీ హాల్లో జరిగిన సమావేశంలో ఈ మేరకు భాస్కరరావు బృందం సమితి సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మార్గాన్ని నాగేశ్వరరావు ,మహిళా ఉపాధ్యక్షురాలుగా కోసూరు చండీప్రియ,ప్రధాన కార్యద ర్శిగా సిపి రెడ్డి ,కార్యదర్శి కూర్మదాసు ప్రభాకర్, దాసరి బ్రహ్మ గిరీష్ కోశాధికారిగా తొంటేపు వీరభద్రరావు తదితరులు ఎన్నికయ్యారు. మాజీ శాసనసభ్యులు రౌతు ప్రకాష్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. పూర్వాధ్యక్షులు విశ్వనాథ్ గోపాలకృష్ణ, డాక్టర్ కర్రి రామారెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్వాధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు, సమితి అనుబంధ సంస్థలకు త్వరలో నియామకాలు చేయాలని నిర్ణయించారు.

# ఇటీవల మరణించారు కుటుంబ సభ్యులను పరామర్శించిన నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్:**
బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామానికి చెందిన మల్లిడి సత్యనారాయణ రెడ్డి (బుచ్చిరెడ్డి సత్తెం) ఇటీవల మరణించారు.

వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వీరి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకట రామారెడ్డి , మాజీ SAP డైరెక్టర్ గుబ్బల అలేఖ్య, గుబ్బల లాజరు బాబు, తేతల శ్రీనివాసరెడ్డి మరియు తదితర వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పులగర్త నీటి సంఘం అధ్యక్షులుగా గొడితి వెంకటకృష్ణారావు నీటి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక

## శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:**
అనపర్తి మండలం రామవరంలో పులగర్త నీటి సంఘం అధ్యక్షులుగా గొడితి వెంకటకృష్ణారావు మరియు నీటి సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

వారిని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో పులగర్త గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు,నీటి సంఘం సభ్యులు పాల్గొన్నారు.


విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

GENERAL NEWS

ఆదివారం/15/డిసెంబర్/2024
www.viswamvoice.com






## కరెంట్ ఆదా చేద్దాం..

# భావితరాలకు భరోసానిద్దాం





- ఇంటింటా విద్యుత్ పొదుపు.. ఊరంతా వెలుగు
- 14 నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు
- జాతీయ ఇంధన వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కందుల
- ప్రతి ఒక్కరికి ఇంధన పొదుపుపై అవగాహన తప్పనిసరి
- జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ప్రారంభించిన..
- పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
విద్యుత్ విలువైందని.. దానిని వృధా కాకుండా కాపా డుకుందా మని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం స్థానిక వై జంక్షన్ లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వ తేది వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాన్ని జెండా ఊపి మంత్రి కందుల దుర్గేష్ ప్రారం భించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ రూపొందించిన జాతీయ ఇంధన వారోత్సవాల పోస్టర్ ను మంత్రి దుర్గేష్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం విద్యుత్ వృధా చేస్తే భవిష్యత్ తరాలకు అంధకారాన్ని మిగిల్చిన వారమవుతామని ఇంధన ప్రాముఖ్యతను, ఆదా చేయవలసిన విధానాలను మంత్రి దుర్గేష్ వివరించారు. ప్రతి ఒక్కరికి ఇంధనం పొదుపు పై అవగాహన తప్పనిసరి అని తెలిపారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడదామని తద్వారా 60 శాతం కు పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. నేటి సత్సం కల్పమే రేపటి వెలుగుల సహకారం అని పేర్కొన్నారు.. విద్యుత్ పొదు పుతో ఇంధనం ఆదా చేయవచ్చని సూచించారు.. అంతేగాక కరెంటును ఆదా చేస్తే భావితరాలకు భరోసానిచ్చిన వారవుతామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని మంత్రి అభిప్రాయ పడ్డారు. ఇంధనం పొదుపు వల్ల డబ్బు ఆదా చేసుకోవచ్చ న్నారు.ప్రధానంగా ఎలక్ట్రిసిటీ, బొగ్గు, డీజిల్, పెట్రోల్ విషయంలో ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. క్రమంగా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూనే సౌర శక్తిని వినియో గించుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ క్రమంలో ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుతో ఎవరికి వారే విద్యుత్ తయారు చేసుకొని తద్వారా ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలి అని సూచిం చారు. ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఇంధనం పొదుపు విషయంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఇంధన పొదుపు మీద ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్నటి రోజున విజయవాడలో నిర్వహించిన సమావేశంలో విజన్ ఏ 2047ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు అమలులో భాగంగా పది సూత్రాల అంశాలను చక్కగా అర్థమయ్యే విధంగా విశిదీకరించడం జరిగిందన్నారు. అందులో ఇంధనం పొదుపు కూడా ఒక భాగముగా ఉంద న్నారు. భవిష్యత్తు అభివృద్ధిలో విద్యుత్ చాలా అవసరమని దానిని పొదుపు చేయడం ద్వారా అధిగమించవచ్చున్నారు. ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేయటం వల్ల రెండు యూనిట్లు ఉత్పత్తి భారం తగ్గుతుందన్నారు. అదేవిధంగా విద్యుత్ సంబంధిత బల్బులు ఇతర పరికరాలు కొనుగోలు సమయంలో తక్కువ విద్యుత్తును వినియోగించేలా చేస్తే విద్యుత్ ఆదా పెరుగుతుందన్నారు. వ్యవసాయ, గృహ అవసరాలకు సంబంధించి సోలార్ విధానాన్ని వినియో గంలోకి తెచ్చే విధంగా ప్రమోట్ చేస్తున్నామని తద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అవసరం లేని సమ యంలో స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. ఇంధనం పొదుపు వలన భవిష్యత్తు అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ భావితరాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును ఆదా చేసి పునాదులు వేద్దాం అన్నారు. సాంప్రదాయ బల్బులు స్థానంలో ఎల్ఈడి బల్బులు వాడి నేటి సత్ సంకల్పం రేపటి వెలుగులకు సహకారం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఏపీ ఈపిఎంఇ..ఎస్.ఈ కే. తిలక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎన్. సామ్యూల్, వై. డేవిడ్, వై. నారాయణ అప్పారావు, డి.శ్రీధర్ వర్మ, విద్యుత్ శాఖ ఇంజనీర్లు ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 16న యధాతధంగా

# కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

**- నేడు డిసెంబర్ 15 ఆదివారం కలక్టరేట్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతి**

**- కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా,డివిజన్, మండల స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 16 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు సోమవారం ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. భూ సంబంధ సమస్యలు పరిష్కారం కోసం గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో అర్జీలను స్వీకరించడం, అర్హత కలిగిన వాటినీ 33 రోజుల్లో పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవిన్యూ సదస్సు నిర్వహించిన అర్జీలను పి జి ఆర్ ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చెయ్యాలని అధికారులను ఆదేశించి నట్లు తెలిపారు.



**నేడు కలక్టరేట్ లో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం:**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని డిసెంబర్ 15 ఆదివారం నివాళులు అర్పించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు మేరకు కలక్టరేట్ లో జిల్లా యంత్రాంగం తరపున ఉదయం 10 గంటలకి నివాళులు అర్పించనున్నట్లు కలక్టర్ తెలియ చేశారు.

# డ్రైన్, కల్వర్టు నిర్మాణం పరిశీలిస్తున్న కమిషనర్

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడవు మేరకు, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ కృష్ణ నగర్, స్తంభాల గరువు, పట్టాభిపురం ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టే రోడ్ల నిర్మాణం డ్రైన్ టు డ్రైన్ చేయాలని, డ్రైన్లను లెవల్ సరిగా ఉండేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రైన్ల మీద నిర్మాణం చేసే కల్వర్ట్ ల వద్ద మురుగు పారుదల సక్రమంగా ఉండడంలేదని, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అనంతరం డెబ్రిస్ ని తొలగించాలని, సచివాలయాల వారిగా ఎక్కడైనా రోడ్లు ప్యాచ్ వర్క్ చేయాలని గుర్తిస్తే ఎప్పటికప్పుడు చేపట్టాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు రోడ్లకు ఇరువైపులా డ్రైన్ నిర్మాణం చేయాలని, ఆక్రమణదారులకు నోటీసులు అందించి స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తెలియచేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పట్టాభిపురం మెయిన్ రోడ్ నుండి



డిఆర్ఎం ఆఫీస్ వరకు రోడ్, డ్రైన్, శ్యామలా నగర్ గేటు నుండి డిఆర్ఎం ఆఫీస్ వైపు డ్రైన్ నిర్మాణం కోసం ప్రజల నుండి పలు అర్జీలు అందుతున్నాయని, తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పట్టాభిపురంలోని మున్సిపల్ స్విమ్మింగ్ పూల్ ని పరిశీలించి, మరమత్తు పనులపై నివేదిక ఇవ్వాలని ఈఈని ఆదేశించారు. అనంతరం తుఫాన్ నగర్ రోడ్ లోని క్రైస్తవ శ్మశానవాటికను పరిశీలించి, నడక దారిని సిసి రోడ్ వేయాలని, బోరింగ్ పంప్ మరమత్తు చేయాలని, గేటు ఏర్పాటు చేసి, జంగిల్ క్లియర్ చేయాలని డిఈఈ ని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ ఈ.వరప్రసాద్, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిఈఈ మధుసూదన్, శ్రీనివాసరావు, ఏసిపి రెహ్మాన్, ఆర్ఓ బాలాజీ బాష, ఏఎంహెచ్ఓ ఆనంద కుమార్, టిపిఎస్ సత్యనారాయణ, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 15 లక్షల రూపాయల విలువగల

# నకిలీ నోట్లు స్వాధీనం..!!



**శ్రీకాకులం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇద్దరు నిందితుల నుంచి నకిలీ 500 రూపాయల నోట్లు 30 కట్టలు వాటి విలువ 15 లక్షలు, 3 బ్లాక్ కరెన్సీ కట్టలు, బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ %చీశీ. ఝా-30-ాావీ%-2736, 2 సెల్ ఫోన్లు మరియు ఒక్క బ్యాగ్ స్వాధీన పరచుకోని కేసు నమోదు చేసినట్లు శుక్రవారము నిర్వహించిన పత్రిక సమావేశంలో జె ఆర్ పురం సిఐ ఎం అవతారం కేసు వివరాలు వెల్లడించారు.

ముద్దాయిలు.

A1. గనగల్ల రవి (39), కొత్తదిబ్బలపాలెం, గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకులం జిల్లా.

A2 – ఎన్ని రాజేష్ (29) దిగువ వీధి లావేరు విలేజ్ అండ్ మండలం, యాతపేట గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకులం జిల్లా.

వివరాలు : తేదీ 12.12.2024 నాడు జి సిగడం పోలీస్ స్టేషన్ ఎస్సై మధు గారికి రాగలిగిన ఖచ్చితమైన సమాచారం పై తన సిబ్బందితో జి.సిగడం మండలం, పెనసాం గ్రామం జంక్షన్ వద్దకు ఇద్దరు రెవెన్యూ (విఆర్వోల) సిబ్బందితో పై స్థలం వద్దకు చేరేసరికి ఇద్దరు వ్యక్తులు బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ No. AP-30-AM–2736 పై వస్తూ పోలీసు వారిని చూసి వెనక్కు తిప్పుతున్నటకు ప్రయత్నించగా ఎస్సై మరియు తన సిబ్బంది వారిని ఆపి అనుమానంతో వాళ్ళని మధ్యవర్తులు సమక్షంలో ప్రశ్నించి వారి వద్ద నుండి 15 లక్షల రూపాయలు అనగా 500 రూపాయలు 30 కట్లు మరియు మూడు కట్ల బ్లాక్ మనీ అందులో గనగల్ల రవి %ూ/శీ% అమ్మోరు, కొత్తదిబ్బలపాలెం గ్రామం, ఎచ్చెర్ల మండలం తెలియజేసి. తను డిగ్రీ వరకు చదువుకున్నట్లు 2014లో ప్రైవేట్ స్కూల్ నడుపుచు నష్టం వాటిల్లి దాని తర్వాత సూపర్ మార్కెట్ ప్రారంభించి దానిలో నష్టం వాటిల్లినందున. ఎన్ని రాజేష్ అను అనువారు కళింగ కలింగ వాయిస్ పేపర్ ఎండిగా పనిచేస్తున్నట్లు, గనగల్ల రవి అనువానితో పరిచయమై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను సంపాదిం చవలని ఉద్దేశంతో దొంగ నోట్లు వ్యాపారం చేద్దామని అనుకొని దొంగ నోట్లు తెచ్చుట కొరకు ఇదే క్రమంలో పర్లాకిమిడి, గుణుపూర్ ఒరిస్సా ప్రాంతాల తిరిగి దొంగ నోట్లు తయారు చేసే విధానం మరియు రైస్ పుల్లింగ్ బిజినెస్ గురించి తెలుసుకొనుటకు తిరిగి కొన్ని దొంగ నోట్లు టెస్టింగ్ కొరకు అక్కడినుంచి తెచ్చి అది పబ్లిక్ లో చలామణి చేయగా ఈ విషయం సక్సెస్ కావడం జరిగింది వలన ఈ విధంగా ఈ బిజినెస్ లో 20 లక్షలు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకున్నాము. ఈ క్రమంలో రాపాక ప్రభాకర్ అలియాస్ ప్రతాపరెడ్డి మరియు కృష్ణమూర్తి పరిచయమై దొంగ నోట్ల వ్యాపారం 1:3 నిష్పత్తిలో ఇస్తామని వాళ్లు చెప్పడం వలన రాపాక ప్రభాకర్ అలియాస్ ప్రతాపరెడ్డి! 5 18 లక్షలు ఇచ్చి బ్లాక్ కరెన్సీ 60 లక్షలు తీసుకొని వచ్చారు. అదేవిధంగా గనగల రవి,ఎన్ని రాజేష్ భద్రాచలం వెళ్లి అక్కడ నుంచి నకిలీ నోట్లు తయారీకి ఉప యోగించే రసాయనాలు కొన్ని రసాయ నాలు తీసుకొని వచ్చినారు. తరువాత కృష్ణమూర్తికి ఐదు లక్షలు అమౌంట్ ఇవ్వగా అతను 15 లక్షలు దొంగ నోట్లు ఇచ్చినట్లు ఈ నోట్లు రాజంపై నుండి సాలూరు, ఒరిస్సా వివిధ ప్రాంతాలలో చలామణీ చేయడం కొరకు వెళుతున్న సమయంలో ఈ దినము 12.12.2024 పెనసాం గ్రామం జంక్షన్ వద్ద పోలీసులకు పోలీసులకు పట్టి పడినట్లు తెలియ జేసినారు. నకిలీ నోట్ల వ్యవహారంలో పాత్ర ఉన్నటువంటి ప్రతాపరెడ్డి కృష్ణమూర్తి మరియు మిగతా వ్యక్తులు ను అరెస్టు చేయవలసి ఉంది.

శ్రీకాకుళం జిల్లా (ఎస్పీ) సూప రింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేశ్వరరెడ్డి, IPS శ్రీకాకుళం ఎస్డీపీఓ వివేకనంద డిఎస్పి పర్యవేక్షణలో ఈ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసిన సిఐ, ఎస్ఐని, పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:**
సమాజ శ్రేయస్సు కోసం ప్రజలకు మంచిని చేరవేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబ డుతున్న జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్యని గుం టూరు జిల్లా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాసి మల్ల రాజేష్ తెలిపారు పులివెందులలో సాక్షి విలేఖరి పై కొందరు దుర్మా ర్గులు దాడి చేయడాన్ని నిరసిస్తూ గుంటూరు జిల్లా తెలుగు జర్నలిస్ట సంక్షేమ సంఘం నగరంపాలెం గుర్రం జాషువా విగ్రహం వద్ద నిరసన కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు ఈ సంద ర్భంగా వాసుమల్ల రాజేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తిలో భాగంగా వార్తల సేకరణకు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పనిచేస్తున్న జర్నలిస్టులపై అకా రణంగా దాడులు చే యటం పరిపాటిగా మారిందని ఉన్నత న్యాయ స్థానం జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివా రించడానికి పలు నిర్ణయాలు వెలుపరిచినప్పటికీ చట్టాలు సమర్థంగా పనిచేసి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కోవాల్సి ఉందని ఆయన అన్నారు గుంటూరు జిల్లా తెలుగు జర్నలిస్ట సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ అహ్మద్ మాట్లాడుతూ విలేకరులపై దాడులకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వాలు జర్నలి స్టులకు రక్షణగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.







# డోకిపర్రు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

**గుడ్లవల్లేరు మండలంలో పీ4 విధానంలో భాగస్వామ్యం కావాలని మేఘా కృష్ణారెడ్డిని కోరిన సీఎం**

**మండల పరిధిలోని బీపీఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు అంగీకరించిన కృష్ణారెడ్డి**

**గుడ్లవల్లేరు, విశ్వంవాయిస్ న్యూస్ :** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం స్వామి వారిని దర్శించు కున్నారు.

ఆలయానికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్తలు పీ.వీ కృష్ణారెడ్డి దంపతులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలు అందించారు.

పూజా కార్య క్రమం అనంతరం ఆలయం నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

'వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని కృష్ణారెడ్డి దం పతులు బాగా అభివృద్ధి చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లో పేదరిక నిర్మూలనకు గురించి ప్రస్తావించాం. 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం, దేశంలో ఏపీ అగ్రభాగాన ఉంటాయి. జమిలి విధానంలో భాగంగా దేశంలో ఎన్నికలన్నీ ఒకసారి జరిగితే అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుంది. మూడు నెలలకు ఒకసారి దేశంలో ఎన్నికలు జరుగుతూ ఉంటే పాలకులు ఎన్నికల కోసమే పని చేయాల్సి ఉంటుంది.' అని అన్నారు.

పీ4 విధా నంలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని బీపీఎల్ కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు చొరవ తీసుకోవాలని కృష్ణారెడ్డికి సీఎం చంద్ర బాబు సూచించగా ఆయన అంగీకరించారు.


ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని పేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు పారిశ్రామిక వేత్తలు తోడ్పాటునందించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# సిద్ధుకి మళ్లీ అదే రిజల్ట్..!



తమిళ నటుడే అయినా తెలుగులో కూడా స్టార్ ఇమేజ్ తెచ్చుకున్నాడు టాలెంటెడ్ హీరో సిద్ధార్థ్. తెలుగులో నువ్వస్తానంటే నేనొద్దంటానా, బొమ్మరిల్లు సినిమాలు చేసి అప్పటి యూత్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న సిద్ధార్థ్ కొన్నాళ్లు కోలీవుడ్ కే పరిమితమై సినిమాలు చేస్తూ వచ్చాడు. ఐతే మధ్యలో ఎన్ టీ ఆర్ బాద్షా లో కనిపించిన సిద్ధార్థ్ ఆఫ్టర్ లాంగ్ టైం మహాసముద్రం సినిమాలో నటించాడు. శర్వానంద్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్న సిద్ధార్థ్ కి ఆ సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. మళ్లీ అప్పటి నుంచి సిద్ధార్థ్ తన సినిమాలను తెలుగులో రిలీజ్ చేస్తున్నాడు. ఐతే తనను టాలీవుడ్ సరిగా గుర్తించలేదు. తనకు అవార్డులు రాకుండా చేశారంటూ కొందరి మీద అస్త్రాలు వేస్తూ ఉండే సిద్ధార్థ్ ఎప్పుడు ప్రెస్ మీట్ పెట్టినా సరే ఏదో ఒక ట్రోలింగ్ స్టఫ్ వదిలేస్తాడు. లేటెస్ట్ గా అతను మిస్ యు అనే సినిమా చేశాడు. సిద్ధార్థ్ మిస్ యు వాయిదా వేసుకున్నాడు. మళ్లీ డిసెంబర్ 13న రిలీజ్ ఫిక్స్ చేసుకున్నాడు. ఐతే ఈ సినిమా ప్రమోషన్స్ లో చెన్నైలో ఒక ఇంటర్వ్యూలో పుష్ప 2 పాట్నా ఈవెంట్ పై జేసీబీ ఆడించినా జనాలు వస్తారని కామెంట్స్ చేశాడు. ఐతే దాన్ని మళ్లీ కవర్ చేయాలని చూశాడు కానీ వర్క్ అవుట్ కాలేదు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. డైరెక్టర్ కావాలనుకున్న హీరో యాక్సిడెంట్ వల్ల రెండేళ్ల గతాన్ని మర్చిపోతాడు. ఆ తర్వాత బెంగుళూరు లో కేఫ్ లో జాబ్ చేస్తుంటే హీరోయిన్ ను చూసి ఇష్టపడి పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె రిజెక్ట్ చేస్తుంది. ఆమె ఎందుకు ఒప్పుకోదంటే దానికి ఒక బ్యాక్ స్టోరె ఉంటుంది. అదే మిస్ యు కథ. ఇది కాస్త హాయ్ నాన్న కథకు దగ్గరగా ఉంటుంది. ఈ సినిమా దర్శకుడు ఎన్ రాజశేఖర్ అన్ని విధాలుగా ఫెయిల్ అయ్యాడు. స్క్రీన్ ప్లే, క్యారెక్టరైజేషన్ క్లారిటీ లేదు. ఇక సినిమాకు లెంగ్త్ తక్కువే అయినా బోర్ అనిపిస్తుంది. నా సామిరంగతో హిట్ అందుకున్న ఆషికా రంగనాథ్ ఆకట్టుకోలేదు. కొన్ని సీన్లు మాత్రమే ఇంప్రెస్ చేయగా ఓవరాల్ సినిమా మెప్పించలేదు. ఈ సినిమాకు తెలుగు రెండు రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో బజ్ రాలేదు. అందుకే సినిమాను ఎవరు పట్టించుకోలేదు.

## మోడ్రన్ అవుట్‌ఫిట్‌లో అహ్సాస్ చన్నా అందం



సినీ పరిశ్రమలోని యువ కథానాయికల్లో అహ్సాస్ చన్నా ఒకరు. ఆమె హిందీ టెలివిజన్ రంగంలో పని చేసింది మరియు ప్రధాన స్రవంతి హిందీ సినిమాల్లోకి ప్రవేశించింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా తెరంగేట్రం చేసిన ఆమె ఆ తర్వాత సోలో హీరోయిన్‌గా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆమె వాస్తు శాస్త్రం, కభీ అల్విదా నా కెహ్నా, మై ఫ్రెండ్ గణేశా మరియు ఫూంక్ వంటి అనేక ప్రాజెక్ట్‌లలో పని చేసింది. నటి సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది మరియు తన అభిమానులు మరియు అనుచరులతో ఆకట్టుకునే చిత్రాలను పంచుకుంటుంది. అహస్సాస్ ఇటీవల సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న కొన్ని చిత్రాలను పంచుకున్నారు. నటి ఫొటోలను దినేష్ అహుజా బంధించారు. ప్రీతి పటేల్ నటికి హెయిర్ స్టైలింగ్ చేసింది. అహ్సాస్ ఆధునిక దుస్తులను ధరించి కనిపించింది, అందులో ఆమె చాలా అందంగా కనిపించింది. నటి ఆకట్టుకునే దుస్తుల శైలిని కలిగి ఉంది మరియు ఆమె ఫ్యాషన్ స్టేట్‌మెంట్ చాలా బాగుంది. పని విషయంలో, ఆమె చివరిగా రుఖ్ చిత్రంలో కనిపించింది. నటి తన తదుపరి చిత్రాలను ఇంకా ధృవీకరించలేదు.

## బ్రదర్స్ ఇద్దరితోనూ ఒకేసారి శ్రీలీల సినిమాలు..!



రాఘవేంద్రరావు కొత్త పెళ్లి సందడి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. ఆ సినిమా డిజాస్టర్‌గా నిలిచినా తెలుగు ప్రేక్షకులకు శ్రీలీల నచ్చింది. అందుకే రవితేజకు జోడీగా ధమాకా సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో చాలా సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుకు జోడీగా త్రివిక్రమ్ దర్శకత్వంలో గుంటూరు కారం సినిమాలో ఈ అమ్మడు నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన మంచి పేరు మాత్రం దక్కించుకుంది. అందుకే ఈ అమ్మడికి మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు నితిన్‌కి జోడీగా నటించిన రాబిన్‌హుడ్ సినిమా విడులకు సిద్ధంగా ఉంది. సంక్రాంతి కానుకగా ఆ సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయి. రాబిన్‌హుడ్ కాకుండా ఇంకా పలు సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తోంది, మరికొన్ని చర్చల దశలో ఉన్నాయి. ఇటీవలే నాగ చైతన్య హీరోగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. త్వరలోనే ఆ సినిమా షూటింగ్‌లో శ్రీలీల జాయిన్ కాబోతుంది అంటూ ఆమె సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇటీవల నాగ చైతన్యతో నటించేందుకు ఎంపిక అయిన శ్రీలీల అనూహ్యంగా అఖిల్ అక్కినేనితో కలిసి నటించే అవకాశంను దక్కించుకుంది. వినరో భాగ్యము విష్ణు కథ దర్శకుడు మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో అఖిల్ అక్కినేని సినిమా రూపొందబోతుంది. అందుకు సంబంధించిన చర్చలు ముగింపు దశకు చేరుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో రూపొందబోతున్న వీరి కాంబో మూవీలో హీరోయిన్‌గా శ్రీలీలను ఎంపిక చేయడం జరిగిందనే వార్తలు వస్తున్నాయి. ఇదే నిజం అయితే ఒకేసారి ఇద్దరు అక్కినేని బ్రదర్స్‌తో సినిమా చేసే అవకాశం దక్కించుకున్న హీరోయిన్‌గా శ్రీలీల నిలువబోతుంది. శ్రీలీల ఇటీవల పుష్ప 2 లో కిస్సిక్ అంటూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఐటెం సాంగ్స్‌లో నటించను అంటూనే అల్లు అర్జున్, సుకుమార్‌లపై శ్రీలీల ఆ పాటలో నటించి మెప్పించింది. ఒక వైపు హీరోయిన్‌గా వరుసగా సినిమాలు వస్తున్న సమయంలో ఐటెం సాంగ్‌లో నటించడం అనేది చాలా పెద్ద విషయం. ఆకట్టుకునే అందంతో పాటు మంచి డాన్సర్ కమ్ నటి అయిన శ్రీలీల ముందు ముందు మరింత మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసే అవకాశాలు రావాలని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. చైతూ, అఖిల్‌ల సినిమాలు వచ్చే ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

క్రీడా వాయిస్

### 59వ ఓవర్ చివరి బంతికి

## కేన్ విలియమ్సన్ క్లీన్ బౌల్డ్



న్యూజిలాండ్ వెటరన్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ విచిత్రకర రీతిలో ఔటయ్యాడు. బంతిని స్టంప్స్‌పైకి తన్ని దురదృష్టకర రీతిలో. న్యూజిలాండ్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. శనివారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగింది. ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన కేన్ విలియమ్సన్ ఆచితూచి ఆడి హాఫ్ సెంచరీ దిశగా సాగాడు. కానీ ఇంగ్లండ్ పేసర్ మాథ్యూ పోట్స్ బౌలింగ్‌లో దురదృష్టకర రీతిలో ఔటయ్యాడు. మాథ్యూ పోట్స్ వేసిన 59వ ఓవర్ చివరి బంతికి కేన్ విలియమ్సన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇన్ స్వింగర్‌గా వేసిన ఈ బంతిని కేన్ మామ డిఫెన్స్ చేసే ప్రయత్నం చేశాడు. బ్యాట్‌ను తాకిన బంతి పిచ్ అయ్యి బౌన్స్ అవ్వగా.. కేన్ మామ కాలితో అడ్డుకునే ప్రయత్నం చేశాడు. కానీ అదే కాలుతో బంతిని వికెట్లపైకి నెట్టాడు. దాంతో స్టంప్స్ కిందపడగా.. ఓ అంటూ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ప్రస్తుతం ఈ వికెట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పాపం కేన్ మామ అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 82 ఓవర్లలో 9 వికెట్లకు 315 పరుగులు చేసింది. కెప్టెన్ టామ్ లాథమ్(135 బంతుల్లో 9 ఫోర్లతో 63), మిచెల్ సాంట్నర్(54 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 50 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. విల్ యంగ్(92 బంతుల్లో 10 ఫోర్లతో 42), కేన్ విలియమ్సన్(87 బంతుల్లో 9 ఫోర్లతో 44), కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఇంగ్లండ్ బౌలర్లలో మాథ్యూ పోట్స్, గస్ అట్కిన్సన్ మూడేసి వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. బెన్ స్టోక్స్‌కు ఓ వికెట్ దక్కింది. కెరీర్‌లో ఆఖరి మ్యాచ్ ఆడుతున్న టిమ్ సౌథీ(10 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 23) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మిచెల్ సాంట్నర్(50 బ్యాటింగ్) కు అండగా క్రీజులో నిలబడ్డాడు. మూడు భారీ సిక్స్‌లు కొట్టి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. టీమ్ సౌథీ ఇంగ్లండ్ ఆటగాళ్లంతా స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు.


## బుమ్రా, సిరాజ్.. ఆకాశ్ దీప్‌ను చూసి నేర్చుకోండి: చతేశ్వర్ పుజారా



ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో భారత పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లు మెరుగ్గా బౌలింగ్ చేయలేదని వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా అన్నాడు. తొలి 6 ఓవర్లలో ఆసీస్ బ్యాటర్లను ఈ ఇద్దరూ పేసర్లు ఇబ్బంది పెట్టలేకపోయారని విమర్శించాడు. ఈ ఇద్దరి కంటే యువ పేసర్ ఆకాశ్ దీప్ మెరుగ్గా బౌలింగ్ చేశాడని కొనియాడాడు. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా శనివారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో తొలి రోజు 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(19 బ్యాటింగ్), నాథన్ మెక్‌స్వీనీ(4 బ్యాటింగ్) ఆచితూచి ఆడారు. ఈ 13.2 ఓవర్లను సిరాజ్, బుమ్రా, ఆకాశ్‌దీప్‌లే వేసారు. ఓవర్‌కాస్ట్ కండిషన్స్‌తో పాటు పిచ్‌పై గ్రాస్ ఉండటంతో వికెట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందని టీమిండియా బౌలర్లు భావించారు. కానీ బుమ్రా, సిరాజ్ బంతులు ఏమాత్రం స్వింగ్ కాలేదు. బంతి స్వింగ్ అవ్వడం లేదని బుమ్రా చెప్పిన మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. అయితే బుమ్రా సిరాజ్‌లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న పుజారా అన్నాడు. బుమ్రా, సిరాజ్‌లు.. ఆకాశ్ దీప్‌ను చూసి నేర్చుకోవాలని సూచించాడు. ఆకాశ్ దీప్ సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేసి ఆసీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడని చెప్పాడు. బుమ్రా. సిరాజ్‌లు మాత్రం ఎక్స్‌ట్రా ఫుల్ లెంగ్త్, షార్ట్ లెంగ్త్, లెగ్ స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేశారని తెలిపాడు. ఆసీస్ పిచ్‌లపై 6 మీటర్ల పొడవున బౌలింగ్ చేయడం సరికాదన్నాడు. పెర్త్ టెస్ట్‌లో బుమ్రా, సిరాజ్ సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టారని గుర్తు చేశాడు. తొలి 6 ఓవర్లలో విఫలమైనా.. తర్వాత లయను అందుకున్నారని పుజారా చెప్పుకొచ్చాడు. ఉస్మాన్ ఖవాజా, మెక్‌స్వీని భారత బౌలర్ల వైఫల్యాన్ని అందిపుచ్చుకొని క్రీజులో నిలబడ్డారని తెలిపాడు. రెండో రోజు అయిన భారత పేసర్లు సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలని సూచించాడు.

### పిడియాట్రిక్ న్యూరాలజిలో జాతీయ స్థాయిలో

## మొదటి ర్యాంక్ సాధించిన డా ఆర్ అన్విత



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక తల్లి పిల్లల ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన అభినందన సభ లో డా ఆర్ ఎన్ బి చక్రపాణి డా ఆర్ సరస్వతి ల ద్వితీయ కుమార్తె డా అన్విత ని డా బొండ సూర్యారావు డా అద్దాల సత్యనారాయణ లు ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా డా చక్రపాణి మాట్లాడుతూ" డా అన్విత చంటి పిల్లల వైద్య శాస్త్రం లో పోస్ట్ గ్రాద్యుయేషన్ పూర్తి చేసుకుని, ఎయిమ్స్ (ఏ ఐ ఐ ఎమ్ ఎస్ ) వారు నిర్వహించిన పిడియాట్రిక్ న్యూరాలజి సూపర్ స్పెషాలిటీ పరీక్ష కోసం నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించినదని, ఈ కోర్సులో రెండు సీట్లు మాత్రమే ఉంటాయని అన్నారు. డా అన్విత మాట్లాడుతూ" ఒక ప్రణాళిక ప్రకారం చదవడం మరియు మంచి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయుల వలన ఈ ఘనత సాధించాలని అన్నారు. డా అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ" విద్యార్థులందరూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా పాఠాలను ఇష్టపడి చదివినట్లయితే ఎంత గొప్ప విద్య అయినా వంటపడుతుందని అన్నారు. డా బొండ సూర్యారావు మాట్లాడుతూ" విద్యార్థులు మొబైల్ ఫోన్ మరియు టివి వంటి వ్యాపకాలకి దూరంగా ఉన్నట్లయితే చాలా ఉన్నత స్థాయి కి చేరుకుంటారని అన్నారు ఈ కార్యక్రమం లో డా సరస్వతి డా చిట్ల కిరణ్ డా భాస్కర్ తదితరులు పాల్గొని డా అన్విత కి శుభాకాంక్షలు తెలిపారు.

### సెంచరీ బాదిన

## ద్రవిడ్ చిన్న కొడుకు!



టీమిండియా మాజీ హెడ్ కోచ్, బ్యాటింగ్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ చిన్న కొడుకు అన్వయ్ ద్రవిడ్ (100 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగాడు. తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న అన్వయ్ ద్రవిడ్ ఏజ్ క్రికెట్‌లో సెంచరీల మోత మోగిస్తున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ అండర్ 16 టోర్నీ విజయ్ మర్చంట్ ట్రోఫీలో అన్వయ్ ద్రవిడ్ అజేయ శతకంతో చెలరేగాడు. జార?ండ్‌తో శుక్రవారం ముగిసిన మూడ్రోజుల మ్యాచ్‌లో కర్ణాటక తరఫున నాలుగో నెంబర్ ఆటగాడిగా బరిలోకి దిగిన అన్వయ్ ద్రవిడ్ 153 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో సెంచరీ సాధించాడు. మరో బ్యాటర్ అనిరుధ్(76)తో కలిసి మూడో వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన అన్వయ్ ద్రవిడ్.. సుకృత్(33)తో నాలుగో వికెట్‌కు 43 పరుగులు జోడించాడు. ఫలితంగా కర్ణాటక 123.3 ఓవర్లలో 441/4 స్కోరుతో చివరిరోజును ముగించింది. దాంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జార్ఖండ్ 387 పరుగులకు ఆలౌటైంది. ఇటీవలే జరిగిన కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) అండర్-16 టోర్నీలో బెంగళూరు జోన్‌కు ఆడిన అన్వయ్ ద్రవిడ్ డబుల్ సెంచరీతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక అన్వయ అన్నయ్య సమిత్ ద్రవిడ్ కూడా అండర్ 19 క్రికెట్‌లో సత్తా చాటుతున్నాడు. నిలకడైన ప్రదర్శనతో భారత అండర్ 19 జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవలే ఆస్ట్రేలియా అండర్ 19 జట్టుతో తలపడిన భారత అండర్ 19 జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. ద్రవిడ్ ఇద్దరు కొడుకులు క్రికెట్‌లో దూసుకుపోతుండటంపై అతని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం టీమిండియా హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com